తెలుగు మాసపత్రిక


# కమలవాణి

# KAMALAVANI

రూ.25/-

పేజీలు : 52

సంపుటి : 27 సంచిక : 3 మార్చి 2026





## అమరావతికి చట్టబద్ధత



## రాజధాని అమరావతి బిల్లుకు పార్లమెంటు ఆమోదం




## ఘనంగా ఉగాది వేడుకలు




## శాలివాహన, మొల్ల జయంతి వేడుకలు




## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం


చెరువుల పునరుద్ధరణకు ముందడుగు!
హర్ ఖేత్ కో పానీ పథకం కింద
ఆంధ్రప్రదేశ్‌లో
129 చెరువులను పునరుద్ధరిస్తున్న
మోదీ ప్రభుత్వం
ఈ మేరకు రూ. 67.18 కోట్లతో ప్రకాశం, మార్కాపురం, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో చెరువులకు దక్కనున్న మహర్దశ
వేసవిలో ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు


కొత్త భారతదేశం కోసం..
సరికొత్త పన్ను విధానం!
ఆదాయపు పన్ను చట్టం 2025తో మోదీ ప్రభుత్వం సరికొత్త విప్లవం
TAX
65 ఏళ్ల నాటి సంక్లిష్ట పన్ను చట్టాలకు పూర్తిగా స్వస్తి
ఏడాదికి ₹12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను భారం లేదు
పిల్లల ఎడ్యుకేషన్ అలవెన్స్ నెలకి ₹100 నుండి ఏకంగా ₹3,000కు పెంపు
నవ భారత నిర్మాణం కోసం సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గిస్తూ చారిత్రాత్మక సంస్కరణ!


మీకు తెలుసా?
గతంలో చిన్న పొరపాట్లకు కూడా వ్యాపారులకు జైలు శిక్ష పడేది
రూల్స్ పేరుతో అనవసర తనిఖీలు వ్యాపార వృద్ధిని అడ్డుకునేవి
పాత చట్టాల వల్ల పర్మిషన్లు, రవాణాలో విపరీతమైన జాప్యం జరిగేది
కఠిన నిబంధనల వల్ల ఫార్మా రంగంలో ఆవిష్కరణలకు ఆటంకం కలిగేది
నేడు జన్ విశ్వాస్ బిల్లుతో ఈ కష్టాలకు చెక్!

తెలుగు మాసపత్రిక

# కమలవాణి
KAMALAVANI

సంపుటి : 27 సంచిక : 3 మార్చి 2026

## లోపలి పేజీల్లో


| | |
|---|---|
| రాజధాని అమరావతికి చట్టబద్ధత | 4 |
| అమరావతిపై పార్లమెంటులో చర్చ | 6 |
| ప్రజారాజధానిగా అమరావతి | 12 |
| ఉగాది వేడుకలు | 14 |
| సర్‌పై అవగాహన సదస్సు | 18 |
| సమాజం రుణపడి ఉంది | 20 |
| చట్టసభల్లో అడుగుపెట్టాలి | 22 |
| డప్పు కళాకారుల సమావేశం | 24 |
| కుమ్మరి సామాజిక వర్గ అభ్యున్నతిపై భాజపాకు చిత్తశుద్ధి | 26 |
| అనంతశక్తికి రూపం మహిళ | 30 |
| గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా | 32 |
| స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన | 34 |
| ప్రధాని మోడీ మనసులో మాట | 38 |
| పశ్చిమాసియా సంక్షోభం | 40 |
| నక్సలిజం నుంచి విముక్తి దిశగా భారత్ | 42 |
| భారత్‌ను కాపాడిన దీర్ఘకాలిక వ్యూహం | 44 |
| పరివర్తన ద్వారా ఆర్థిక సాధికారత | 46 |
| ప్రపంచ ఆరోగ్య శక్తిగా ఎదిగిన భారత్ | 48 |


మీ వార్తలు, సంబంధిత ఫొటోలు, ఫొటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా మెయిల్‌లో కూడా కమలవాణికి పంపించవచ్చు. మీరు పంపాల్సిన చిరునామా ఈ మెయిల్ Kamalavani 2017@ gmail.com

Published and Printed by NUKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyoti Process Pvt Ltd, Nidumukkala village, Tadikonda mandal,GUNTUR - 522016. A.P. Editor : VAMARAJU SREE SATYA MURTY Phone: 0866-2441135

Vulluri Gangadhar, Associate Editor,
Ch.Srinivas, Sub Editor

## సంపాదకీయం

### నవ్యాంధ్రకు నవశకం

ఆంధ్రప్రదేశ్ ప్రజల దశాబ్ద కాలపు నిరీక్షణకు ముగింపు పలుకుతూ కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. అమరావతికి పూర్తిచట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవర ణ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం లభించడం నవ్యాంధ్రకు అందించిన అతిపెద్ద భరోసా. రాష్ట్ర విభజన జరిగి పన్నెండేళ్లు గడుస్తున్నా తమ రాజధాని ఏదో సగర్వంగా చెప్పుకునే కనీసస్థితి ప్రజలకు లేకుండా పోయింది. ఈ చారిత్రక లోటును భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం శాశ్వతంగా తీర్చింది.

2014లో నూతన రాజధానిగా అమరావతిని ఎంపిక చేసినా, 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల కొత్తరాగాన్ని అందుకుంది. ఈ ముసుగులో అమరావతిని అణచివేసేందుకు కుట్రలు చేసింది. రాజధానికోసం స్వంత భూములను స్వచ్ఛందంగా ఇచ్చిన రైతులను దారుణమైన నిర్బంధాలకు గురిచేసి ఐదేళ్ల పాటు అశాంతిని నెలకొల్పింది. పారిశ్రామిక అభివృద్ధికి పూర్తిగా తిలోదకాలివ్వడంతో పెట్టుబడిదారులు ఆందోళనచెంది రాష్ట్రం వంక చూడటమే మానేశారు. దీంతో రాష్ట్రం మరింత ఘోరమైన వెనుకబాటుకు గురైంది.

అదే మూడు రాజధానుల నినాదంతో ఎన్నికలకువెళ్లిన వైకాపా కు ఓటర్లు తగిన బుద్ధిచెప్పారు. ఆ పార్టీని ఓడించి భాజపా, తెదేపా, జన సేనలతో కూడిన ఎన్డీఏ కూటమికి బ్రహ్మాండమైన విజయాన్ని కట్టబెట్టా రు. అమరావతి మాత్రమే ఏకైక రాజధానిగా ఉండాలన్నది ప్రజానీకం ప్రగాఢ వాంఛ అని స్పష్టంగా తేలిపోయింది. ఈ నేపథ్యంలో నూతన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు అహర్ని శలు విశేషకృషి చేస్తోంది.

ఈ ప్రగతి ప్రస్థానంలో ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా అమ రావతికి విచ్చేసి 54 వేల కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీని ఫలితంగా విశాఖపట్నం, అనకాపల్లి ప్రాంతాల్లో ఏకంగా 2.60 లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలర్ స్టీల్ లాంటి దిగ్గజ కంపెనీలతో పాటు సెమికండక్టర్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో అమరావతి 'క్వాంటం కంప్యూటింగ్ సెంటర్' గా ఆవిర్భవించనుంది.

కొత్త కంపెనీలు పెట్టుబడులు పెట్టాలన్నా, సుస్థిరమైన అభివృ ద్ధి సాధించాలన్నా బలమైన రాజధాని అత్యవసరం. అమరావతి కోసం రైతుల నుంచి ఉదారంగా లభించిన 34 వేల ఎకరాల భూములు నిర్మా ణానికి అపారమైన ఆర్థిక దన్ను ఇవ్వనున్నాయి. ఈ భూములతో అమరా వతికి పూర్తిస్థాయి సెల్ఫ్ సస్టైనబులిటీ (ఆర్థిక స్వావలంబన) చేకూరింది. ప్రగతిని కాంక్షిస్తున్న మోదీ ప్రభుత్వం చట్ట సవరణ చేయడం ఒక చారిత్ర క పరిణామం. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోకి ఇతోధికంగా పెట్టుబడులు ప్రవహించి, రాష్ట్రం అత్యంత సుస్థిరంగా, వేగంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు మెండుగా ఏర్పడ్డాయి.

# రాజధాని అమరావతికి చట్టబద్ధత




మంత్రి లోకేశ్ ఈ ఘట్టాన్ని రాజ్యసభ గ్యాలరీలో కూర్చుని స్వయంగా తిలకించారు. ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్‌తో పాటు పలు పార్టీల ఎంపీలను ఆయన స్వయంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు.

### అసెంబ్లీ చారిత్రక తీర్మానం

రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014 లో సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం ఆమోదించింది.

## రాజధాని బిల్లుకు పార్లమెంటు ఆమోదం

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఈ బిల్లును లోక్‌సభ, రాజ్యసభలు ఆమోదించాయి. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ ఈ బిల్లును మార్చి ఒకటన లోక్‌సభ, మార్చి 2న రాజ్యసభల్లో ప్రవేశపెట్టారు. ఉభయ సభల్లో రెండున్నర గంటలకు పైగా దీనిపై చర్చించారు. లోక్‌సభలో జరిగినచర్చల్లో అధికార భాజపాతో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్‌తో సహా 11 రాజకీయ పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు , రాజ్యసభలో జరిగిన చర్చల్లో 11 రాజకీయ పార్టీలకు చెందిన 17 మంది ఎంపీలు పాలుపంచుకున్నారు. మొత్తం 35 మంది మాట్లాడారు. వైసీపీ మినహా అన్ని పార్టీల సభ్యులూ సంపూర్ణంగా బిల్లును సమర్థించారు. లోక్‌సభలో మాదిరిగానే రాజ్యసభ లోనూ బిల్లును వ్యతిరేకించిన వైసీపీ.. రాజ్యాంగంలో రాజధాని అన్న మాట ఎక్కడుందని ప్రశ్నిస్తూ వాకౌట్ చేసింది. భాజపా తరఫున కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, దగ్గుబాటి పురందేశ్వరి, సిఎం రమేష్, పాకా వెంకట సత్యనారాయణ, ఆర్. కృష్ణయ్య, శంభు శరణ్ పాటిల్ (బిహార్), తెదేపా తరఫున కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చెంద్రశేఖర్, బీద మస్తాన్‌రావు, కోన సతీశ్ బాబు ప్రసంగించారు. నదీముల్ హక్ (టీఎంసీ), సందీప్ పాఠక్, సంజయ్‌సింగ్ (ఆప్), సంజయ్ యాదవ్, మనోజ్ కుమార్ ఝా (ఆర్జేడీ), సంజయ్‌కుమార్ ఝా(జేడీయూ), ప్రియాంక చతుర్వేది (ఉద్ధవ్ శివసేన), నిరంజన్ బిషి (బీజేడీ).. అమరావతికి చట్టబద్ధత బిల్లుకు సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించిన రాజధాని తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించి... కేంద్ర ప్రభుత్వానికి పంపింది. రాష్ట్ర విభజన సమయంలో సెక్షన్-5 ప్రకారం హైదరాబాద్ పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంది. అయితే, విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని పేరును స్పష్టంగా పొందుపరచలేదు. ఇప్పుడు సెక్షన్ 5(2)ను సవరించి, 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని' అని స్పష్టమైన చట్టబద్ధత కల్పించాలని



## ఆంధ్ర ప్రజలకు ఉపరాష్ట్రపతి అభినందనలు



బిల్లు ఆమోదం పొందిన తర్వాత రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్ర పతి సీపీ రాధాకృష్ణన్ సభలోనే రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామి కటాక్ష వీక్షణాలు రాష్ట్రంపై ప్రసరించాలని ఆయన అభిలషించారు. దీంతో గ్యాలరీలో కూర్చున్న మంత్రి లోకేశ్, పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణ దేవరాయలు, పార్టీ లోక్‌సభ ఎంపీలు లేచి నిలబడి ఉపరాష్ట్ర పతికి నమస్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు: పీవీఎన్ మాధవ్



ఏపీకి అమరావతిని అధికారిక రాజధానిగా లోక్‌సభలో బిల్లును ఆమోదించడం రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపీవీయన్ మాధవ్ అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం దీర్ఘకాలంగా కొనసాగుతున్న రాజధాని వివాదానికి ఈ బిల్లు ద్వారా స్థిరమైన, శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. అమరావతిని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని, తద్వారా పెట్టుబడులు పెరిగి యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం, మార్గనిర్దేశానికి ఆంధ్రప్రదేశ్ బీజేపీ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

అసెంబ్లీ కోరింది. గతంలో ప్రభుత్వం నోటిఫై చేసిన రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పరిధిని కేంద్రచట్టంలో భాగంగా గుర్తించాలని తీర్మానించారు. దీనివల్ల రాజధాని మాస్టర్ ప్లాన్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేనిధులు, గ్రాంట్లు మౌలిక సదుపాయాల కల్పనలో న్యాయపరమైన చిక్కులు తొలగి పోతాయి. ఈతీర్మానం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా... దానిని అమలు చేసేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వేగంగా చర్యలు చేపట్టారు. పార్లమెంటు ఉభయసభల అధిపతులకు ఈ తీర్మానం చేరింది. దీంతో పార్లమెంటు సమావేశాల్లో విభజన చట్ట సవరణ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. రాజధాని అమరావతి విషయంలో కొన్నేళ్లుగా ఉన్న అనిశ్చితికి



ఈ తీర్మానం ముగింపు పలకింది. రాజధాని రైతులకు, పెట్టుబడిదారులకు, రాష్ట్ర ప్రజలకు ఇది ఒక భరోసాగా నిలుస్తుంది. అమరావతి ఒక నగరం మాత్రమే కాదు... ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అని ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

# అమరావతిపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చ



## తెలుగు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా అభివృద్ధి చెందాలి

## - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

రాజధాని అమరావతి బిల్లుపై లోక్‌సభలో కేంద్ర మంత్రి శ్రీజి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి రాష్ట్ర రాజధానిగా ఏర్పడటానికి పూర్తి మద్దతు తెలుపుతూ, రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పాటుకు ప్రజల దీర్ఘకాల పోరాటం, త్యాగాలు కారణమని పేర్కొన్న ఆయన, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు రాజధాని లేదు అని చెప్పుకునే పరిస్థితి రావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాలు ఆరోగ్యకరమైన పోటీతో అభివృద్ధి చెందాల్సి ఉండగా, అమరావతి విషయంలో స్పష్టత లేకపోవడం సమస్యగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేయడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. ఎయిర్‌పోర్టులు, మౌలిక వసతుల అంశంపై మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే అనేక విమానాశ్రయాలు ఉన్నాయని తెలిపారు. అదే సమయంలో తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధి ఆలస్యమైందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ట్రైబల్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు అమలు అవుతున్నాయని, తెలంగాణలోకూడా రైల్వేలు, జాతీయ రహదారుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని వివరించారు. తెలంగాణలో గతంలో తగిన అభివృద్ధి జరగకపోవడం వల్లే ఉద్యమం వచ్చిందని పేర్కొన్నారు. ఈచర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కూడా మహానుభావుల పుట్టినిల్లుఅని పేర్కొంటూ, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు, జాతీయపతాక రూపకర్త పింగళి వెంకయ్యవంటి మహానుభావుల సేవలను గుర్తుచేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రులు ఎన్.టి. రామారావు, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వంటి నాయకుల కృషిని ప్రస్తావించారు. తెలంగాణ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అవసరం ఏర్పడిన నేపథ్యంలో, ఈ బిల్లు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం కోసం సుమారు 34 వేల ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు సరైన న్యాయం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రైతులు ఇచ్చిన భూములకు తగిన పరిహారం, హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అభివృద్ధి పేరుతో రైతుల ప్రయోజనాలు దెబ్బతినకూడదని హెచ్చరించారు.

## ఒకే మాట.. 'రాజధాని అమరావతి'

## రాజ్యసభలో కేంద్ర మంత్రి రామ్మోహన్



'ఐదు కోట్ల మంది ఆంధ్రులు అందరిదీ ఒకే మాట.. అదే రాజధాని అమరావతి' అని కేంద్ర పౌర విమానయాన మంత్రి శ్రీ రామ్మోహన్‌నాయుడు అన్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందుతున్నందున ఇది ఏపీచరిత్రను పునర్నిర్వచించే చారిత్రాత్మకమైన రోజని పేర్కొన్నా రు. ప్రపంచవ్యాప్తంగాఉన్న తెలుగు వారందరికీ ఇది ఎంతో భావోద్వేగంతో కూడిన క్షణమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు, 2026పై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. విభజన సమయంలో ఏపీకి రూ.16వేల కోట్ల రెవెన్యూ లోటుఉందని, భవిష్యత్తుపై అస్పష్టత నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి క్లిష్ట సమయంలో ప్రజలకు చంద్రబాబు ఒక ఆశాకిరణంలా నిలిచారని కొనియాడారు. ఒక కొత్త విమానాశ్రయ నిర్మాణానికి వెయ్యి ఎకరాలు సేకరించడమే

## ఉభయ సభల్లో చర్చ

కష్టమైన తరుణంలో, అమరావతి రైతులు కేవలం 58 రోజుల్లో 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా రాజధానికోసం ఇచ్చారని ప్రశంసించారు. 'గత వైసీపీ ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం అమరావతిని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించింది. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్రంలో గందరగోళం, అనిశ్చితిని సృష్టించింది. ఎవరెన్ని కుట్రలు పన్నినా అమరావతిలో ఒక్క ఇటుక కూడా కదల్చలేకపోయారు. రాజధాని కోసం పోరాడిన మహిళలను, గర్భిణులను సైతం నాటి వైసీపీ ప్రభుత్వం హింసించింది.' అని రామ్మోహన్ ఆరోపించారు. అమరావతిని పునర్నిర్మాణం చేస్తామని 2024 ఎన్నికల్లో శ్రీకాకుళం నుంచి కుప్పంవరకు ప్రజలకు కూటమి హామీ ఇచ్చిందని, వారు 175కి 164 సీట్లు ఇచ్చి చారిత్రాత్మక విజయాన్ని అందించారని చెప్పారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, అనంతపురం, రాయలసీమ ఇలా అన్ని ప్రాంతాల ప్రజలు ఏకగ్రీవంగా అమరావతికి మద్దతు తెలిపారని, ఇది ఈ అంశంపై రాష్ట్రవ్యాప్త ఐక్యతను చాటిచెబుతోందని పేర్కొన్నారు.

### ప్రజల ఆకాంక్ష నెరవేరిన శుభదినం: శ్రీనివాస వర్మ



ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధతకల్పిస్తూ లోకసభలో ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026 ఆమోదం పొందడంపై కేంద్రమంత్రి శ్రీభూపతిరాజు శ్రీనివాసవర్మ హర్షం వ్యక్తంచేశారు. ఈ బిల్లు ఆమోదంతో రాష్ట్రప్రజల్లో, ముఖ్యంగా రాజధానికోసం భూములిచ్చిన రైతాంగంలో నెలకొన్న దశాబ్దకాలం నాటి సందిగ్ధత తొలగిపోయాయని ఆయన పేర్కొన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈచర్య స్పష్టంచేస్తోందన్నారు. రాజధాని ఇప్పుడు చట్ట రూపం దాల్చడంవల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరగడమే కాకుండా, పారి శ్రామిక, ఆర్థికఅభివృద్ధికి బాటలు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ఐదుకోట్ల ఆంధ్రుల చిరకాల స్వప్న సాకారమని, ఈ చారిత్ర కఘట్టం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నాంది పలుకుతుందని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు.

### తెలుగు ప్రజల గౌరవం: డా॥కే.లక్ష్మణ్



అమరావతి నిర్మాణం కేవలం రాజధాని అంశం కాకుండా, తెలుగు ప్రజల గౌరవం, రాష్ట్ర భవిష్యత్తుతో ముడిపడి ఉందని ఎంపీ డా॥ శ్రీ కే. లక్ష్మణ్ పేర్కొన్నారు. అమరావతికోసం రైతులు సుమారు 31 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది దేశ చరిత్రలో అరుదైన ఉదాహరణ అని కొనియాడారు. దీర్ఘకాలంగా పోరాటం చేసిన రైతులు, మహిళలకు ఆయన వందనం తెలిపారు. తెలుగు జాతి గొప్ప చరిత్రను ప్రస్తావిస్తూ, పొట్టి శ్రీరాములు త్యాగంతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. అలాగే ఎన్టీ రామారావు తెలుగు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నాయకుడని ప్రశంసించారు. హైదరాబాద్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు కీలక పాత్ర పోషించారని, అదే దూరదృష్టితో అమరావతినికూడా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణానికి మద్దతుగా నిలిచిందని, ప్రధాని మోడీ నాయకత్వంలో రూ.15 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించారన్నారు. తెలుగు ప్రజల ఆశలు, రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతి అభివృద్ధి వేగవంతం చేయాలన్నారు.

## స్థిరత్వం, న్యాయం కోసం అమరావతి : ఎంపీ పురందేశ్వరి



# ఉభయ సభల్లో చర్చ

అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదని అది వేల మంది రైతుల విశ్వాసం, త్యాగానికి ప్రతీకగా రాజమండ్రి లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి దగ్గుబటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఈ అంశంపై లోక్‌సభలో జరిగిన చర్చలో ఆమె భావోద్వేగ ప్రసంగం చేశారు. ఇది కేవలం ఒక నగర నిర్మాణం కాదని, రాష్ట్ర గౌరవం, రాజ్యాంగ న్యాయం గురించి అని ఆమె స్పష్టం చేశారు. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత, హైదరాబాద్‌ను కోల్పోయిన రాష్ట్రానికి కొత్త రాజధాని అవసరం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణకు హైదరాబాద్ వంటి సిద్ధంగా ఉన్న రాజధాని లభించగా, ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి పరిపాలనా వ్యవస్థ లేకుండా వదిలేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో సరైన చర్చ లేకుండానే విభజన జరిగిందని, అది చరిత్రలో ఒక దుర్దినమని అభివర్ణించారు. అమరావతి రాజధాని కోసం సుమారు 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాల భూమిని ఇచ్చారని ఆమె తెలిపారు. ఇది సాధారణ లావాదేవీ కాదని, ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచే పీపుల్స్ క్యాపిటల్ అని పేర్కొన్నారు. 2015లో ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం రాష్ట్రానికి ఒకభరోసా కలిగించిన క్షణమని చెప్పారు. రాష్ట్రనిర్మాణంలో రైతుల త్యాగాన్ని గౌరవించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. 2019–2024 మధ్య వైఎస్సార్‌సీపీ పాలనలో మూడు రాజధానుల నిర్ణయం తీసుకోవడం వల్ల అనిశ్చితి నెలకొన్నదని విమర్శించారు. దీని కారణంగా పెట్టుబడులు తగ్గిపోయాయని, అభివృద్ధి దెబ్బతిన్నదని ఆరోపించారు. అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులు 1600 రోజుల పాటు నిరసనలు చేపట్టారని, వారిపై కేసులు పెట్టడం, మహిళలపై దౌర్జన్యాలు జరగడం బాధాకరమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపిన మహిళలపై దౌర్జన్యం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా అంశాన్ని ప్రస్తావిస్తూ, అది బిల్లులో భాగం కాకపోయినా కేంద్రం రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తోందని చెప్పారు. చివరగా, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రయోజనాలు కోరడం లేదని, స్థిరత్వం, న్యాయం మాత్రమే కోరుతోందని ఆమె స్పష్టంచేశారు. అమరావతిని చట్టబద్ధంగా రక్షించాల్సిన అవసరం ఉందని, రైతుల విశ్వాసాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమరావతికి మద్దతు ప్రకటించిన సమాజ్‌వాదీ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతూ, వైఎస్సార్‌సీపీ ఎంపీలు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

## యూపీఏ ప్రభుత్వ నిర్ణయంతో ఇబ్బందులు: ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ

రాజ్యసభలో చర్చసందర్భంగా ఎంపీ శ్రీపాకా వెంకట సత్యనారాయణ తన ప్రసంగంలో బిల్లుకు మద్దతు తెలిపారు. సభలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన చారిత్రక పరిణామాలను వివరించారు. భారతదేశంలో రాష్ట్రాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వాల నిర్ణయాలవల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయని గుర్తుచేశారు. 1956లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో పొట్టిశ్రీరాములు త్యాగం కీలకపాత్ర పోషించిందని తెలిపారు. అలాగే టంగుటూరి ప్రకాశం పంతులుచేసిన కృషివల్ల



ఆంధ్ర రాష్ట్ర స్వరూపం ఏర్పడిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ఆంధ్రప్రదేశ్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని విమర్శించారు. ముఖ్యంగా 2014లో జరిగిన విభజనను ఎన్నికల దృష్టితో తీసుకున్న నిర్ణయంగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై మాట్లాడుతూ, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల విశ్వాసంతో సుమారు 34,000 ఎకరాల భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా సమకూరిందన్నారు. అయితే ప్రభుత్వాలు మారడంతో విధానాలు మారడం వల్ల ప్రజల్లో నమ్మకం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ కేవలం వ్యతిరేకతకే పరిమితమైందని విమర్శించారు. చివరగా, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధిదిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతుందని




విశ్వాసం వ్యక్తం చేస్తూ, అమరావతి బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించారు.

## అన్నివర్గాల్లో సానుకూల వైఖరి - ఆర్.కృష్ణయ్య, ఎంపీ

'అమరావతిలో రాజధాని నిర్మాణానికి మేం పూర్తిగా సమర్థిస్తున్నాం. దీనిపై ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్నివర్గాల ప్రజల్లో సానుకూల వైఖరి ఉంది. అమరావతి గొప్ప తాత్విక భూమి. బౌద్ధం, శైవం, వైష్ణవం అలరారిన తపోభూమి. అక్కడ ఏర్పాటు చేస్తున్న రాజధానిని అందరూ సమర్థించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీలున్న ఆ ప్రాంతంలో రాజధాని ఏర్పాటు వల్ల భూముల ధరలు పెరిగి, వారు ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశం ఉంది. దీన్ని రాజకీయ కోణంలో చూడకుండా అందరూ మద్దతివ్వా' లని ఎంపీ ఆర్ కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. భూముల ధరలు పెరగడం, ఐటీ కంపెనీలు రావడంవల్ల నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. రాజధాని ప్రాంతంలో బలహీన వర్గాల కోసం గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు, స్టడీ సర్కిళ్లు, కోచింగ్‌సెంటర్లు ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.



# శాసనసభలో అమరావతిపై తీర్మానంపై చర్చ

## అమరావతికి చట్టబద్ధతతో జగన్ వెన్నులో వణుకు
## మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం



రాజధాని అమరావతికి పార్లమెంటు ద్వారా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో మాజీ సీఎం జగన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. దీంతో నిరాశనిస్పృహలకులోనై రాజధానిపైన, కూటమి ప్రభుత్వంపైనా అవాకులు చవాకులు, అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అమరావతిని రాష్ట్ర ఏకైక, శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ, దానికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన చారిత్రాత్మక తీర్మానానికి బీజేపీ తరఫున మంత్రి సత్యకుమార్ యాదవ్ సంపూర్ణమద్దతు ప్రకటించారు. అసెంబ్లీలో జరిగినచర్చలో ఆయన మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ విధ్వంసకర పాలనను ఎండగట్టారు. భవిష్యత్తులో ఏ వికృత మనస్తత్వం కలిగిన పాలకులు వచ్చినా రాజధానిని మార్చలేనంత పటిష్టంగా ఈ తీర్మానం ఉండబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధికి కేంద్రం కట్టుబడిఉందని, విభజన చట్టంలోని హామీలన్నింటినీ నెరవేరుస్తున్నామని తెలిపారు. 189 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం ముందుకు రావడం అమరావతికి పెనుమార్పుగా నిలుస్తుందని పేర్కొన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి 100శాతం నిధులను కేంద్రమే భరిస్తోందని, అలాగే విశాఖ రైల్వే జోన్, అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ వంటి కీలక ప్రాజెక్టులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాయలసీమలో కీలకమైన సాగునీటి ప్రాజెక్టులపట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల వైకాపా పాలనను రాష్ట్రానికి సోకిన ఒక భయంకరమైన వైరస్‌తో పోల్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఆ వైరస్‌ను వదిలించుకున్నారని, దీనికి భిన్నంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమదృష్టితో అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రచించి అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ఇప్పుడు మోదీ-చంద్రబాబు సమన్వయంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగుతోందన్నారు.

## వైకాపా హయాంలో రాక్షస పరిపాలన
## భాజపా శాసనసభాపక్షనేత విష్ణుకుమార్ రాజు

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారని భాజపా శాసనసభాపక్షనేత విష్ణుకుమార్ రాజు విమర్శించారు. అమరావతికి చట్టబద్ధత




కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "పరిశ్రమలు, పెట్టుబడుల్ని రాష్ట్రం నుంచి తరిమేసిన ఘనత జగన్ ది. వైకాపా ప్రభుత్వంలో రాక్షస పాలన జరిగింది. లంకలో రావణాసురుడి పాలనలోనూ అంత దుర్మార్గం జరిగి ఉండదు. అందుకే జగన్‌ను ఎవరూ నమ్మొద్దు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. అమరావతి ప్రస్తావన వచ్చినప్పుడల్లా రాజధానికి భూములిచ్చిన రైతులను తలచుకోవాల్సిందే. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని ఇప్పుడు కూటమి ప్రభుత్వం పునర్నిర్మిస్తోంది.. అభివృద్ధిని వికేంద్రీకరించి పరిశ్రమల్ని, పెట్టుబడులను తీసుకొస్తున్నారు" అని తెలిపారు.

## అమరావతి పై అనిశ్చితికి నేటితో తెరపడింది: సుజనా చౌదరి

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంపై విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ వేదికగా ఆయన మాట్లాడుతూ అమరావతి అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రికని, ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2019లో వచ్చిన ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి అమరావతిని

## ఏకైక రాజధాని: చంద్రబాబునాయుడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి మాత్రమే ఏకైక రాజధాని అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా దీనికి చట్టబద్ధత కల్పించే తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపుతోందన్నారు. రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాలు ఇస్తే, గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో కుట్రలు చేసి, నిర్మాణాలను నిలిపివేసి రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. నాడు హైదరాబాద్‌లో సైబరాబాద్‌ను నిర్మించి ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసినట్లుగానే, అమరావతిని సింగపూర్ కంటే మెరుగ్గా తీర్చిదిద్దుతామన్నారు. విభజన కష్టాల నుంచి కోలుకుని కేవలం 9 నెలల్లోనే సచివాలయాన్ని నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం అమరావతిలో రూ.56,000 కోట్ల విలువైన పనులు వేగంగా జరుగుతున్నాయని, 2028 నాటికి మెజార్టీ నిర్మాణాలను పూర్తి చేస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజారాజధానిగా అమరావతి : పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతి మాత్రమేనని, దీనికి చట్టబద్ధత కల్పించే తీర్మానానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులను గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మోసం చేసి, వారిపై కక్షగట్టి దారుణంగా హింసించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని కాపాడుకుని, ప్రజలకు రాజకీయ స్థిరత్వం కల్పించడానికే తాము ఎన్డీఏ కూటమిగా ఏర్పడ్డామని స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబు విజన్, మోడీ సహకారంతో అమరావతి పునర్నిర్మాణం మళ్లీ ఊపందుకుంది. వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, హడ్కోల నుంచి నిధులు సమీకరించి మౌలిక సదుపాయాల పనులు వేగవంతం చేశామన్నారు. ప్రజా రాజధాని: జాతీయ బ్యాంకులు, భారీ పెట్టుబడులు మళ్లీ రాష్ట్రానికి వస్తున్నాయని, అమరావతి భవిష్యత్తులో ప్రపంచ స్థాయి "ప్రజా రాజధాని"గా మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కుంటుపరిచిందని, మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో అయోమయం సృష్టించిందని విమర్శించారు. విభజన చట్టం సెక్షన్ 5 ప్రకారం అమరావతిని రాజధానిగా గుర్తించారని, గతంలో తాము కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో కూడా అమరావతిని రాజధానిగా పొందుపరిచామని గుర్తు చేశారు. గతంలో మాజీ కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ సహకారంతో అమరావతికి క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ మినహాయింపులు, వరల్డ్ బ్యాంక్ నిధులు మంజూరయ్యాయని, ఎన్నో కేంద్ర సంస్థలు రాజధాని ప్రాంతంలో స్థలాలను కొనుగోలు చేశాయని తెలిపారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అమరావతి రాజధాని మాత్రమే కాదని, రాబోయేరోజుల్లో ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ఒకకీలక కేంద్రంగా ఎదగబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రజారాజధానిగా అమరావతి



2014లో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం.. దేవతల రాజధాని అమరావతి పేరుతో రాష్ట్రానికి నూతన రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 2014 అక్టోబరు 4న తుళ్లూరు ప్రాంతాన్ని రాజధానిగా ప్రకటించింది. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో రాజధాని నగరం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ల్యాండ్ పూలింగ్ పద్ధతిని ప్రతిపాదించింవది. ఈ పథకం కింద 34,400 ఎకరాల భూమిని అప్పగించేందుకు 29,966 మంది అమరావతి ప్రాంత రైతులు ముందుకొచ్చారు. తుళ్లూరు చుట్టుపక్కల ప్రాంతాల్లోని 29 గ్రామాల ప్రజలతో వందల సమావేశాలు, సదస్సులు, చర్చల అనంతరం 2017 జనవరి 1 నుంచి ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను ప్రారంభించి ఆగస్టు 16 నాటికి పూర్తి చేశారు.

### ఆర్థిక రాజధానిగా అమరావతి

అమరావతి కేవలం అధికార కేంద్రమే కాకుండా ఆర్థిక రాజధానిగా విలసిల్లాలనేది లక్ష్యం. ఇక్కడ ప్రారంభించే ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పన జరగాలి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో పాటు ఉద్యోగాల కల్పన, గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా, నాణ్యమైన నివాసాలు, వనరుల నిర్వహణను ప్రభావితం చేయడం, సాంస్కృతిక, వారసత్వ సంపదను కాపాడుకునేలా రాజధాని ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. 2025 కల్లా 292.80 కి.మీ. మేజర్ రోడ్ల నెట్‌వర్క్ కలిగి ఉండాలని, 35 లక్షల జనాభాతో నివాసాలు, 15 లక్షల ఉద్యోగాల కల్పన చేయాలని భావించారు. పార్కులు, వసతులు, వాకింగ్ ట్రాక్‌లు, వరద నివారణ చర్యలు, టూరిజం, మెట్రో, వాటర్‌వేస్‌తో పాటు నగరంలో ఎక్కడైనా సైకిళ్లపై తిరిగే వెసులుబాటు కల్పించాలని నిర్ణయించారు.

### సీఆర్‌డీఏ ఆవిర్భావం

## పన్నెండేళ్ల ప్రస్థానం

అమరావతి నిర్మాణానికి ముందుగా ఏపీ సీఆర్‌డీఏ ఆవిర్భవించింది. రాజధాని నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు, సమన్వయం, నిర్వహణ, పర్యవేక్షణ, ఆర్థిక సహకారంతో పాటు సీఆర్‌డీఏ ప్రణాళికలను రక్షించే ఉద్దేశంతో క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ, 2014 చట్టం తీసుకొచ్చి, ఏపీ కేపిటల్ సిటీ ఎల్‌పీఎస్ (ఎఫ్ అండ్ ఐ) రూల్స్, 2015 రూపొందించారు. రాష్ట్ర రాజధాని ప్రాంతంగా 8,603.32 చ.కి.మీ. పరిధిని గుర్తించారు. ఈ ప్రాంతంలో 953 గ్రామాలు, 12 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయి. గుంటూరు జిల్లాలోని 26 మండలాలు, కృష్ణా జిల్లాలోని 30 మండలాలను సీఆర్‌డీఏ పరిధిలో చేర్చారు. 217.23 చ.కి.మీ.ల్లో రాజధాని అమరావతిని నోటిఫై చేశారు.

### ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన

2017 అక్టోబరు 22న విజయదశమి నాడు రాజధాని అమరావతికి ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని శ్రీ నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. పార్లమెంటు, పవిత్ర ప్రదేశాల నుంచి మట్టి, నదుల నుంచి నీటిని తెచ్చి ఇక్కడ కలిపారు. అలాగే శంకుస్థాపన ప్రదేశంలో 16వేల గ్రామాల నుంచి పవిత్రమైన నీరు, మట్టి తీసుకొచ్చి నిక్షిప్తం చేశారు. అనంతరం మౌలిక వసతుల కల్పనకు రూ.27,097 కోట్లకు టెండర్లు పిలిచారు. భవన నిర్మాణాల కోసం రూ.10,519 కోట్లు కేటాయించారు. 2014-19 మధ్యకాలంలో రూ.41వేల కోట్లకు టెండర్లు పిలవగా రూ.5వేల కోట్ల పనులు పూర్తి చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నివాసాలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల భవనాలు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చాలా వరకు పూర్తి చేసింది.

## జగన్ రాకతో సీన్ రివర్స్

2019 ఎన్నికల్లో జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైంది. అధికారంలోకి వచ్చినతర్వాత అమరావతిపై ప్లేట్ ఫిరాయించింది. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామంటూ 2019 డిసెంబరు 17న అసెంబ్లీలో జగన్ ప్రకటించారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా అమరావతి ప్రాంత రైతులు, మహిళలు రోడ్లపైకి వచ్చి ఆందోళన బాటపట్టారు. 2020 జనవరి 5న తుళ్లూరు నుంచి మందడం వరకు వేలాది మంది పాదయాత్ర చేశారు. అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని డిమాండ్ చేస్తూ నిరవధిక ఉద్యమం ప్రారంభించారు. ఇదే డిమాండ్‌తో 2020 జనవరి 10న విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి పొంగళ్లు తీసుకుని వెళ్తున్న రైతు మహిళలపై పోలీసులు దాష్టీకం ప్రదర్శించారు. అదేనెల 20న వేలాదిమంది మహిళా రైతులు అసెంబ్లీని ముట్టడించారు. మహిళలు, రైతులు, రైతు కూలీలు 2022 నవంబరు 11 నుంచి 21 వరకు 'న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు' పేరుతో తిరుమల వరకు పాదయాత్ర చేశారు. ఆ తర్వాత చేపట్టిన 'అమరావతి నుంచి అరసవల్లి వరకు' రెండో విడత పాదయాత్రను రామచంద్రాపురం వద్ద పోలీసులు అడ్డగించారు. అమరావతి ఉద్యమం 2024 జూన్ 5 వరకు సుదీర్ఘంగా 1,631 రోజుల పాటు కొనసాగి చరిత్ర పుటల్లో నిలిచిపోయింది.

## అమరావతిపై అక్కసు

అమరావతి విధ్వంసానికి జగన్ సర్కారు అనేక కుట్రలకు పాల్పడింది. 2019 జూన్‌లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసకాండకు జగన్ తెర తీశారు. సీఆర్‌డీఏ పరిధిని వైసీపీ సర్కారు 6,993.24 చ.కి.మీ.కు తగ్గించింది. సీఆర్‌డీఏను 45 మండలాలు, 799 గ్రామాలు, 12 పట్టణ స్థానిక సంస్థలకు పరిమితం చేసింది. రాజధాని ప్రాంతంలో భూసేకరణ చేసేందుకు ఇచ్చిన నోటీసులను గుంటూరు కలెక్టర్ నుంచి వెనక్కి తీసుకోవాలని సీఆర్‌డీఏను ఆదేశించింది. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు తాళంపడింది. భూమిలేని పేద రైతులకుఇచ్చే పెన్షన్లకు కూడా చెక్ పెట్టారు. కేవలం రూ.3వేల కోట్ల సివిల్ పనులు కొనసాగించాలని, మిగిలిన రూ.35,583 కోట్ల పనులను నిలిపేయాలని ఆదేశించారు. వైసీపీ నేతలు ప్రపంచ బ్యాంకుకు ఫిర్యాదుచేసి నిధులు రాకుండా నిలిపేశారు. భూకేటాయింపులు పొందిన 130 సంస్థల్లో 122 సంస్థలు నిర్మాణాలను నిలిపేశాయి.

## హైకోర్టు తీర్పుతో బ్రేకులు

రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించి, అభివృద్ధి చేయాలని 2022 మార్చి 2న హైకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది.

## కమిటీలు... నివేదికలు

మూడు రాజధానులు ప్రకటించిన తర్వాత 2019 సెప్టెంబరు 13న జీఎన్ రావు కమిటీని అధ్యయనం కోసం వేస్తున్నట్లు జగన్ ప్రకటించారు. ఈ కమిటీ డిసెంబరు 20న ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అదే నెల 29న హైపవర్ కమిటీని ఏర్పాటు చేశారు. 2020 జనవరి 3న బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ నివేదిక సమర్పించింది. జనవరి 19న అందిన హైపవర్ కమిటీ నివేదికను 20న అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించారు. జూలై 16న బిల్లును అసెంబ్లీలో తిరిగి ప్రవేశపెట్టి ఆమోదించారు. జూలై 17న బిల్లులను కౌన్సిల్‌కు, 18న గవర్నర్‌కు పంపారు. జూలై 31న గవర్నర్ సంతకం చేశారు.




## కూటమితో పునరుత్తేజం

2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరావతిని కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి నిర్మాణంకోసం నిధులు సమకూర్చింది. భూములు పొందిన కేంద్ర సంస్థలు మళ్లీ పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కేంద్ర సహకారంతో అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రోడ్లు, నీటిసరఫరా, డ్రైనేజీ, విద్యుత్, రైతుల ప్లాట్‌లు, ప్రభుత్వ భవనాలు, పట్టణాభివృద్ధికి రూ.49వేల కోట్లు కేటాయించారు. తుళ్లూరు, అమరావతి మండలాల్లో ఏడు గ్రామాల్లో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా 22 వేల ఎకరాలు సమీకరించనుంది.

## ప్రధానిచే పునఃప్రారంభ పనులు

మే 3, 2025న అమరావతి పునఃప్రారంభ వేదిక నుంచి రూ.58 వేల కోట్ల విలువైన పనులను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రోడ్లు, రైల్వేలు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి.. రూ.54,028 కోట్లతో 83 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన మోదీ.. రూ.4,050 కోట్లతో మరో 9 ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితంచేశారు. మొత్తం రూ.58 వేలకోట్ల విలువైన 92 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. వాటిలో శాసనసభ, హైకోర్టు, సచివాలయం-హెచ్‌వోడీ భవనాల నిర్మాణం, అమరావతి మౌలిక సదుపాయాలు, అమరావతి వరద నివారణ పనులు, అమరావతి భూసమీకరణ- మౌలిక సదుపాయాల కల్పన, గృహ సముదాయాల నిర్మాణం వంటి పనులు ఉన్నాయి. అలాగే రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణం, నాగాయలంకలో మిస్సైల్ పరీక్షా కేంద్రం, రైల్వే ప్రాజెక్టుల పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు చేశారు. వీటిలో కేంద్ర ప్రాజెక్టులు కాకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన 74 ప్రాజెక్టుల విలువే రూ.49 వేల కోట్లుగా ఉంది

# ఆత్మగౌరవం, సాంస్కృతిక వైభవ పునరుద్ధరణే భాజపా లక్ష్యం




టి శాస్త్రీయత లేదనే ఒక తప్పుడు అభిప్రాయాన్ని మనలో మనమే ఏర్పరచుకున్నామని ఆయన అన్నారు. కుల వివక్షత, అంటరానితనం, సతీ సహగమనం వంటి సామాజిక రుగ్మతలను భూతద్దంలో చూపిస్తూ, సనాతన ధర్మాన్ని తక్కువచేసి చూపే ప్రయత్నం జరిగిందన్నారు. ఆత్మవిస్మృతికి గురైన జాతి మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

### మాతృభాషపై నిర్లక్ష్యం తగదు

పరభాష మోజులోపడి మాతృభాష అయిన తెలుగును నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని మాధవ్ పేర్కొన్నారు. ప్రముఖకవి డాక్టర్ సి. నారాయణ రెడ్డి రాసిన "పంచకట్టుటలోన ప్రపంచాన మొనగాడు... ఎవడెయ్య వాడు...ఇంకెవడు తెలుగు వాడు" అనే గీతాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఆప్యాయతను పంచే "అమ్మా, నాన్న, అత్తయ్య, మామయ్య, పెదనాన్న, బాబాయ్" వంటి అద్భుతమైన తెలుగు పిలుపులు నేడు మృగ్యమైపోతున్నాయని, వాటిస్థానంలో ఆంగ్లపదాలు వచ్చి చేరాయని ఆయన విమర్శించారు. ఆంగ్లం నేర్చుకుంటేనే గొప్పవాళ్లం అనే భ్రమ నుంచి బయటపడాలని పిలుపునిచ్చారు.

## పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, వేల సంవత్సరాల పరాధీన పాలనలో భారతజాతి కోల్పోయిన ఆత్మగౌరవాన్ని, సాంస్కృతిక వైభవాన్ని తిరిగి పునఃప్రతిష్ఠించేందుకు ఆవిర్భవించిన జాతీయవాద సంస్థ అని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ స్పష్టంచేశారు. "నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్" (దేశం ముందు, ఆ తర్వాతే పార్టీ, చివరగా వ్యక్తిగతం) అనే ఉన్నతమైన సిద్ధాంతంతో తమపార్టీ పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగిన ఉగాది వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇటు ఆధునిక ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి, అటు సనాతన ధర్మ శాస్త్రాలను ఔపోసన పట్టిన ప్రముఖ పండితులు శ్రీ వెంకట సుబ్రహ్మణ్య శివరామ యజ్ఞనారాయణశర్మ చేసిన పంచాంగ శ్రవణాన్ని ఆయన కొనియాడారు. మతం, శాస్త్రీయత రెండూ వేరు కాదని, హిందూ ధర్మం అత్యంత శాస్త్రీయమైనదని మాధవ్ ఈ సందర్భంగా వివరించారు.

### పరాయి పాలనతో ఆత్మన్యూనత

గురు పరంపరకి సంబంధించిన ఒక గొప్ప వేద భూమి, జ్ఞాన భూమిగా మనం తలచుకుంటాం. భారతదేశానికి సంబంధించిన ఏ అంశాన్ని మనం మాట్లాడినా కూడా అంతే గొప్పగా మనం అభివర్ణిస్తాం. కానీ దురదృష్టం ఏమైపోయిందంటే...సుమారు వెయ్యి సంవత్సరాల పాటు సాగిన విదేశీయుల పరిపాలన కారణంగా భారతీయుల్లో తీవ్రమైన ఆత్మన్యూనతా భావం (ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్) ఏర్పడిందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మన ఆచార వ్యవహారాలు, పండుగలు, సంప్రదాయాలు అన్నీ పుక్కిటి పురాణాలని, వాటిలో ఎలాం






## సమయపాలనకు మారుపేరు హిందూ ధర్మం

భారతీయులకు సమయపాలన (పంక్చువాలిటీ) తెలియదని, ఆలస్యంగావస్తే 'ఇండియన్ పంక్చువాలిటీ' అంటూ బ్రిటీష్ వారు మనపై ఒక విషాన్ని ప్రచారంచేశారని, ఇలాంటి ఆత్మనింద మనం కూడా ఇంకా నమ్ముతున్నామని మాధవ్ ఆక్షేపించారు. వాస్తవానికి ప్రపంచంలో కాలాన్ని గడియలు, విఘడియలతో సహా కచ్చితంగా గణించే అద్భుతమైన శాస్త్రీయ వ్యవస్థ పంచాంగం రూపంలో మనకు మాత్రమే ఉందన్నారు. షోడశ సంస్కారాల దగ్గర నుంచి ప్రతి శుభకార్యానికి ముహూర్తం చూసుకునే సంస్కృతి హిందూ ధర్మంలో ఉందని, సమయానికి అత్యంత విలువనిచ్చే జాతి మనదేనని ఆయన స్పష్టం చేశారు.

## ఆర్ఎస్ఎస్ స్ఫూర్తి - జాతీయ చైతన్యం

దేశంలో ఆత్మవిస్మృతికి గురైన హిందూ సమాజాన్ని మేల్కొలిపి, వారిలో జాతీయ భావాన్ని రగిలించేందుకు భారతీయ జనతా పార్టీ అవిర్భవించిందన్నారు. భాజపా ఒక రాజకీయ పార్టీయే కాదు. ఏవైతే వ్యవస్థలు మననుంచి దూరమయ్యాయో, భారతీయత అనే ఒకఅంశం మనం మర్చిపోయామో, దాన్ని తిరిగి పునఃప్రతిష్ట చేయడంకోసమే ఈ పార్టీ ఏర్పడిందన్నారు. ఆ విధంగా భారతదేశంలో ఉండే ప్రతి పౌరుడికి ఈ దేశం పట్ల అనురక్తి, మన సంస్కృతిపట్ల, మన ధర్మంపట్ల అభిమానం కలగటం, దీంట్లో ఉండేవిశేషాలు అర్థం చేసుకోవడం, జీర్ణించుకోవడం నలుగురికి చెప్పడం... ఇదే పరమావధి. అలాగే మనకి ఈ యొక్క పార్టీ ఆవిర్భావానికి ప్రేరణాకర్త డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ వందేళ్లక్రితం రాష్ట్రీయ స్వ యంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ను స్థాపించారని మాధవ్ గుర్తుచేశారు. హెడ్గేవార్ జన్మించిన ఉగాది పర్వదినం దేశ చరిత్రలో అత్యంత పవిత్రమైనదని ఆయన కీర్తించారు. విజయదశమి నాడు ప్రారంభ మైన ఆర్ఎస్ఎస్ ప్రయాణంనేడు శతాబ్ది ఉత్సవాలకు చేరుకుందని, శాఖలద్వారా సమాజంలో ఐకమత్యాన్ని, శక్తిని, ఆత్మగౌరవాన్ని పెంపొందించే మహోద్యమంగా ఆర్ఎస్ఎస్ అవతరించిందని ఆయన ప్రశంసించారు.

## విశ్వవేదికపై మోడీ జైత్రయాత్ర

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం నేడు ప్రపంచానికి మార్గదర్శిగా (విశ్వగురువుగా) ఎదుగుతోంది. ఆయన ఒక గొప్ప వైతాళికుడిగా దేశాన్ని ముందుకు నడిపిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో భారత్ పట్ల గౌరవాన్ని పెంపొందించారు. భారతదేశం ఇతరులపై దాడులు చేయకుండా, తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే పురోగమిస్తోంది.






మోడీ గారి దౌత్య చాతుర్యానికి గుర్తింపుగా ఇప్పటివరకు 38 దేశాలు తమ అత్యున్నత పురస్కారాలను అందించాయి. వీటిలో ప్రధానంగా ఏడు ముస్లిం మెజారిటీ గల్ఫ్ దేశాలు ఉండటం ఆయన అంతర్జాతీయ ప్రభావాన్ని చాటిచెబుతోంది. మరోవైపు, మన సంస్కృతిలోని 'స్వ' (స్వీయ) గుర్తింపును గౌరవించుకోవాల్సిన అవసరం ఉంది. శాస్త్రీయ సంగీతం, నృత్యం, భాషలు మన వారసత్వ సంపదలుగా మాధవ్ పేర్కొన్నారు.

## ఉగాది పచ్చడిలోని శాస్త్రీయత

ముఖ్యంగా ఉగాది పండుగ అత్యంత శాస్త్రీయమైనది. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, మన శరీరం, మనస్సు, ఆత్మను సమతుల్యం చేసే గొప్ప జీవన సూత్రాలను కలిగి ఉన్నాయి. మానవ జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలకు, భావోద్వేగాలకు ఉగాది పచ్చడి ప్రతీక అని అన్నారు. ఇటువంటి గొప్ప సంప్రదాయం, అంతరార్థం కలిగిన సంస్కృతి మరే దేశంలోనూ లేదు. మన సంస్కృతిలోని ఈ పరమార్థాన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ గర్వంగా ముందుకు సాగాలని మాధవ్ వివరించారు. 60 సంవత్సరాల తెలుగు సంవత్సరాల చక్రం మానవుని సగటు ఆయుర్దాయాన్ని సూచిస్తుందని, శూన్యాన్ని (జీరో), అనంతాన్ని (ఇన్ఫినిటీ) ప్రపంచానికి పరిచయం చేసింది మనమేనని ఆయన గుర్తుచేశారు. శాస్త్రీయ సంగీతం, నృత్యం, భాషల పట్ల ప్రతి ఒక్కరూ అభిమానం పెంచుకోవాలన్నారు.



## అందరికీ శుభం జరిగే

## గురు కాలం

ఈ నూతన సంవత్సరానికి రాజు 'గురువు' అని పంచాంగ శ్రవణంలో పండితులు చెప్పడాన్ని ఉటంకిస్తూ... గురు భూమి అయిన భారతదేశానికి ఇక తిరుగులేదని మాధవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వదేశీ ప్రతిజ్ఞ చేయాలని, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తొలుత పండితులు యజ్ఞ నారాయణ శర్మ పంచాంగ శ్రవణం వినిపించగా, అనంతరం సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన ఏడుగురు ప్రముఖులను బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఘనంగా సత్కరించింది. ఈ వేడుకల్లో స్థానిక కుటుంబాలు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సప్తరంగాల ప్రముఖులకు ఉగాది పురస్కారాలు:

ఈ ఉగాది వేడుకలసందర్భంగా సమాజంలోని ఏడు ప్రధాన విభాగాలకుప్రాతినిధ్యం వహిస్తున్న ఏడుగురు ప్రముఖులను బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఘనంగా సత్కరించింది.

సుబ్బారావు (తెలుగు అధ్యాపకులు): అంతరించిపోతున్న మాతృభాషను కాపాడే దిశగా.. రాబోయే ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తెలుగు భాషకు సర్వోన్నత స్థానం కల్పిస్తామని, పదవ తరగతి పరీక్షలు సైతం తెలుగులో రాసే అవకాశం తీసుకువస్తామని హామీ ఇస్తూ ఆయనను సత్కరించారు.

రామదాసు (అర్చకులు): హిందూ ధర్మానికి మూలస్తంభాలైన అర్చక వ్యవస్థకు ప్రతినిధిగా.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భాజపా ఎన్టీ ఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం నేతృత్వంలో నవమి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఇన్‌ఛార్జి, బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాస్ రాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మజ, ప్రవీణ్ రంకా, పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి బిఎల్ ఎన్ పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బీజేపీ రాష్ట్ర నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పూజా అనంతరం భక్తులకు పానకం, వడపప్పు, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

రాజేశ్వరి (నర్సు): సమాజ ఆరోగ్యానికి ప్రతీకగా, సుశ్రుతుని వారసురాలుగా సేవలు అందిస్తున్న సేవలకు సత్కారం.

నంబి రెడ్డి (రైతు): సేంద్రియ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుకు గుర్తింపుగా.

కొలుసు కృష్ణ (చేనేత కార్మికుడు): మానవ నాగరికతకు, సంస్కృతికి అద్దం పట్టే వస్త్ర ప్రపంచానికి ప్రతీకగా నిలిచిన చేనేత కార్మికుడికి సన్మానం.

మధుసూదన్ (ఎక్స్–ఆర్మీ): దేశ రక్షణలో పాలుపంచుకున్న మాజీ సైనికోద్యోగికి గౌరవ సత్కారం.



ప్రసాద్ (ఆంధ్రజ్యోతి విలేకరి): లోక కళ్యాణం కోసం వార్తలు చేరవేసిన నాటి నారదుని ప్రతిరూపంగా, నేటి పత్రికా విలేకరుల ప్రతినిధిగా ఈయనను సత్కరించారు.

సమాజఅభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఈ ఏడు రంగాలవారిని గుర్తించి గౌరవించడం పట్ల సభికులు హర్షంవ్యక్తం చేశారు. దేశం, ధర్మం, సంస్కృతి, స్వదేశీ విధానాల పట్ల ప్రతి ఒక్కరూపునరంకితం కావాలని, "ఆత్మనిర్భర్ భారత్" సాధనకు కృషి చేయాలని అందరూఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. చివరగా "రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే నమో వయం వైశ్రవణాయ కుర్మహే..." అంటూ వేద మంత్రోచ్చారణలమధ్య, పంచాంగ శ్రవణం చేసిన మూర్తి గారిని రాష్ట్ర అధ్యక్షులు సత్కరించడంతో, సన్మాన గ్రహీతల పరిచయ కార్యక్రమంతో ఉగాది వేడుకలు అత్యంత వేడుకగా, స్ఫూర్తిదాయకంగా ముగిశాయి.

కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరాం, పాతూరి నాగభూషణం, రాష్ట్ర కార్యాలయం ఇన్‌ఛార్జి ఉప్పలపాటి శ్రీనివాసరాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతల సురేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా, భాజపా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి బిఎల్ఎన్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఓట్లు, చొరబాటుదారుల ఏరివేతే లక్ష్యంగా ఎస్.ఐ.ఆర్

## రాష్ట్ర స్థాయి అవగాహనా సదస్సు




ప్రజాస్వామ్య మనుగడకు అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా ప్రక్షాళనపై భారతీయ జనతా పార్టీ  రాష్ట్రశాఖ దృష్టి సారించింది. ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్.ఐ.ఆర్ – ) ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చింది. నకిలీ ఓట్లను తొలగించడం, అక్రమ చొరబాటుదారుల ఓటు బ్యాంకు రాజకీయాలకు చెక్ పెట్టడమే లక్ష్యంగా భాజపా సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) కార్యశాలను (వర్క్ షాప్) ఘనంగా నిర్వహించారు.

ఈ ప్రతిష్టాత్మక సదస్సులో భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్, ఎస్.ఐ.ఆర్ రాష్ట్ర కన్వీనర్ నెల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఉత్తరప్రదేశ్ మధుర ఎమ్మెల్యే, యూపీ మాజీ మంత్రి, పార్టీ జాతీయ నాయకులు శ్రీకాంత్‌శర్మ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

### నకిలీ ఓట్ల ఏరివేతతో ప్రతిపక్షాలకు వణుకు: పీవీఎన్ మాధవ్

సదస్సును ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు శ్రీమాధవ్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ అనేది కేంద్ర ప్రభుత్వానిదో లేక బీజేపీదో ప్రత్యేక అజెండా కాదని, ఇది పూర్తిగా స్వతంత్ర రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం చేపట్టే ప్రక్రియ అని స్పష్టం చేశారు. దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) జరుగుతోందని తెలిపారు. అయితే, ఈసారి టెక్నాలజీని, అధునాతన సాఫ్ట్‌వేర్‌ను పటిష్టంగా వినియోగిస్తుండటంతో అక్రమంగా నమోదైనఓట్లు, బోగస్‌ఓట్లు పెద్ద ఎత్తున తొలగింపునకు గురవుతున్నాయని వెల్లడించారు. బీహార్, అస్సాం, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో అక్రమ చొరబాటుదారుల ఓట్లను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తుండటంతో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్‌వంటి ప్రతిపక్ష పార్టీలకు తీవ్ర ఆందోళన పట్టుకుందని మాధవ్ విమర్శించారు. దశాబ్దాలుగా అక్రమ చొరబాటుదారులనే ఓటు బ్యాంకుగా మలచుకుని రాజకీయాలు చేస్తున్న ఆ పార్టీలు.. ఇప్పుడు ఓట్ల తొలగింపు ప్రక్రియకు మతం రంగు పులిమి 'హిందూ–ముస్లిం' వివాదంగా మార్చే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల సంఘం కార్యాలయం ముందు ధర్నాలకు దిగడం వారి రాజకీయ ఓటమి భయానికి నిదర్శనమన్నారు. ఇలాంటి కుట్రల పట్ల బీజేపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న 90 రోజుల పాటు ఎన్నికల ప్రచార సమయం కంటే ఎక్కువగా కష్టపడి పనిచేసి ప్రతి అసలైన భారతీయ ఓటరుకు న్యాయంజరిగేలా చూడాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో సైతం ఈ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తదితర విపక్షాలు రాద్ధాంతం చేయగా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వారికి తమ వాగ్బాణాలతో దీటైన బదులిచ్చారని మాధవ్ గుర్తుచేశారు.

### బూత్ స్థాయిలో నిఘా.. బీఎల్ఏలదే కీలక పాత్ర: రామకృష్ణా రెడ్డి

ఎస్.ఐ.ఆర్ రాష్ట్ర కన్వీనర్ నెల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ప్రసంగిస్తూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యం

త బలమైన ఆయుధమని, సరైన నాయకులను ఎన్నుకోవాలన్నా, అప్రజాస్వామిక ప్రభుత్వాలను గద్దె దించాలన్నా ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండటం ఎంతో అవసరమన్నారు. ఒకే వ్యక్తి ఓటు పలు చోట్ల ఉండటం, చనిపోయిన లేదా వలస వెళ్లిన వారిపేర్లు జాబితాలో దర్శనమివ్వ డం వంటి అక్రమాలకు ఈ రివిజన్ ప్రక్రియతో చెక్ పడుతుందన్నారు. ఇప్పటికే 13 రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగిసిందని, ఏప్రిల్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్‌తోసహా మరో 22 రాష్ట్రాల్లో ప్రారం భం కాబోతోందని తెలిపారు. ఈ భారీ యజ్ఞం లో బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను ఎన్యుమరే షన్ ఫారాల ద్వారా సేకరిస్తారని, ఆ ఫారాల్లో ఓటర్లు తమ ఫోటోలు, అవసరమైన ధృవీకరణ పత్రాలు (పౌరసత్వ నిరూపణకు అవసరమైతే) జత చేసి ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేంద్ర పార్టీ సూచనల మేరకు రాష్ట్రంలో పకడ్బందీ వ్యూహం రచించామన్నారు. నియోజకవర్గ స్థాయిలో బీఎల్ ఏ-1 (బూత్ లెవెల్ ఏజెంట్-1)లను ఇప్పటికే నియమించామని, ఏప్రిల్ 1 లోగా ప్రతి పోలింగ్ బూత్‌కు బీఎల్ఏ-2 (బూత్ లెవెల్ ఏజెంట్-2) లను నియమిస్తామని ప్రకటించారు.

## నిశిత పరిశీలన అవసరం

బీఎల్ఓలు పారదర్శకంగా పనిచేస్తున్నారా? అర్హు




లైన కొత్త ఓటర్ల నమోదు సక్రమంగా జరుగు తోందా? మరణించిన లేదా వలస వెళ్లిన వారి ఓట్లను పారదర్శకంగా తొలగిస్తున్నారా? మ్యా పింగ్ కచ్చితంగా జరుగుతోందా? తదితర అంశాలను బీఎల్ఏ-1, బీఎల్ఏ-2లు సమన్వ యంతో నిశితంగా పరిశీలించాలని ఆయన సూ చించారు. ఆన్‌లైన్ లేదా వెబ్‌సైట్ విధానం ద్వా రా నమోదు చేసుకోవడం పట్ల కూడా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్ర స్థాయిలో తన కన్వీనర్ షిప్‌లో ఒక ప్రత్యేక కమిటీ వేశామని, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నాయకత్వంలో జోన్ల వారీగా సమన్వయకర్తలను నియమించి, జిల్లా అధ్యక్షుల సహకారంతో ప్రతి వారం సమీ క్షలు నిర్వహిస్తామని రామకృష్ణా రెడ్డి వెల్లడించారు.

## ముఖ్య అతిథిగా శ్రీకాంత్ శర్మ దిశానిర్దేశం

ఈ సదస్సుకు జాతీయ నాయకత్వం తరపున ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తరప్రదేశ్ మధుర ఎమ్మెల్యే శ్రీకాంత్‌శర్మకు నాయకులు ఘన స్వాగ తం పలికారు. రెండు దశాబ్దాల పాటు పార్టీ జాతీయ ప్రధాన అధికార ప్రతినిధిగా వాణిని వినిపించిన ఆయన.. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ ఉద్దే శాలు, అమలు విధానాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేశా రు. ఎంపీ పురందేశ్వరి ఆయన ప్రసంగాన్ని తెలు గులోకి అనువదించగా, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ముగింపు ఉపన్యాసం చేశారు. ఈ కార్యశాలలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన బీఎల్ ఏ-1లు, రాష్ట్ర పదాధికా రులు, పార్టీ ప్రజాప్ర తినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నకిలీ ఓట్ల రహిత స్వచ్ఛమైన జాబితా తయారీకి సమష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు
.



# పారిశుద్ధ్య కార్మికులకు సమాజం రుణపడి ఉంది .. సత్యకుమార్

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం




ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పారిశుద్ధ్య రంగంలో నిరంతరం శ్రమిస్తున్న మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఉద్వేగభరితమైన ప్రసంగించారు. ఈ వేదికపై ప్రముఖ హాస్యనటులు, మాజీ మంత్రి బాబూమోహన్, బీజేపీ సీనియర్ నాయ కులు పి.వి.ఎన్ మాధవ్, ఇతర ముఖ్య నాయకులు అడ్డూరి శ్రీరామ్, బ్రహ్మయ్య, సురేంద్ర, రాజు, రాజేశ్వరి, భవాని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్రను, వారుచేస్తున్న నిస్వార్థ త్యాగాలను కొనియాడారు. భారతీయ సనాతన ధర్మంలో స్త్రీ మూర్తులకు ఇస్తున్న అత్యున్నత ప్రాధాన్యతను ఆయన సవివరంగా సభికులకు తెలియజేశారు.

### మహిళలపట్ల అపార గౌరవం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం మన సనాతన సంస్కృతిని పుణికిపుచ్చుకుని మహిళల, పారిశుద్ధ్య కార్మికుల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి ప్రశంసించారు. 2014 అక్టోబర్ నెలలో గాంధీ జయంతి నాడు ప్రధాని మోదీ స్వయంగా చీపురుపట్టి 'స్వచ్ఛ భారత్' అనే మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిన మోడీకి కిందిస్థాయి వర్గాల కష్టాలు, వారి కన్నీళ్లు స్వయంగా తెలుసు. అందుకే పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగి ఆ నీటిని తన నెత్తిన చల్లుకున్న గొప్ప మానవతావాది మన ప్రధాని మోడీ అని ఆయన కీర్తించారు. స్వాతంత్ర్యంవచ్చిన ఇన్ని దశాబ్దాల కాలంలో ఎందరో డాక్టర్లకు, క్రీడాకారులకు, కళాకారులకు ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డులు వరించాయి. తొలిసారిగా ఒకసామాన్య పారిశుద్ధ్య కార్మికుడికి పద్మశ్రీ పురస్కారం మోడీ హయాంలోనే దక్కిందన్నారు.

### మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వ పథకాలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక అద్భుతమైన సంక్షేమ పథకాలు నేరుగా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఆయన సవివరంగా తెలియజేశారు. సుకన్య సమృద్ధి యోజన, బేటీ బచావో బేటీ పఢావో లాంటి ఉన్నతమైన పథకాలు ఆడపిల్లల భవిష్యత్తుకు కొండంత భరోసా ఇస్తున్నాయి. పిఎం జన్‌ధన్ యోజన కింద దేశవ్యాప్తంగా ఏకంగా 53 కోట్ల మందికి జీరో బ్యాలెన్స్ బ్యాంకు ఖాతాలు తెరవడంతో పాటు, ముద్రా యోజన ద్వారా 34 లక్షల కోట్ల రూపాయల రుణాలను విజయవంతంగా అందించారు. ఇందులో ఏకంగా 80 శాతం మంది లబ్ధి దారులు మహిళలే కావడం ఎంతో విశేషం. నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ కింద గ్రామీణ స్వ



యం సహాయక సంఘాల మహిళలకు లక్షల కోట్ల ఆర్థిక సహాయం నిరంతరాయంగా అందు తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు బహిర్భూ మికి వెళ్లలేక చీకటి పడేవరకు పడే అవస్థలను శాశ్వతంగా తొలగించ డానికి స్వచ్ఛ భారత్ కింద పది సంవత్సరాలలో 12 కోట్ల వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మించి వారి ఆత్మగౌరవాన్ని మోడీ ప్రభు త్వం కాపాడిందని మంత్రి వివరించారు.

## పాదాభివందనం

కరోనా మహమ్మారి విజృంభించిన విపత్కర సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ప్రతి ఒక్కరికీ ఈ సభాముఖంగా ఆరోగ్య శాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ శిరస్సు వంచి నమస్కరించారు. ప్రజలంతా ప్రాణభయంతో ఇళ్లకే పరిమితమైన ఆ భయానక కాలంలో ఆశాలు, ఏఎన్ఎంలు, వైద్యులు, నర్సులు, ఫార్మసిస్టు, హెల్త్ ఆఫీసర్లు, పారిశుద్ధ్య కార్మికులు అహర్నిశలు శ్రమించారని ఆయన కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే లక్షా 35 వేల మందికి పైగా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజల ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలక పాత్ర పోషించారని ఆయన సగర్వంగా సభికులకు తెలిపారు.

## ఊహించ ని మార్పులు

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వపు పది లక్షల కోట్ల భారీ అప్పుల భారాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూనే అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి స్పష్టం చేశారు. పరిశ్రమలను రప్పించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఒకటవ తేదీ రాగానే లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ డబ్బులు సకాలంలో చేరుతున్నాయని ఆయన గుర్తుచేశారు. మహిళలకోసం ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించే 'దీపం' పథకం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని ఆయన వివరించారు. 'తల్లికి వందనం' కార్యక్రమం ద్వారా ఇద్దరు పిల్లలున్న వారికి 30 వేలు, నలుగురు ఉంటే 60 వేల చొప్పున 68 లక్షల మంది తల్లుల ఖాతాల్లో నేరుగా నగదు జమచేసే ప్రక్రియ చురుగ్గా కొనసాగుతోందని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల సమాజంలో వస్తున్న సానుకూల మార్పులను వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంవల్లే గ్రామీణ ప్రాంతాల మహిళలు ఎలాంటి రవాణా ఖర్చుల్లేకుండా మెరుగైన వైద్యంకోసం సుదూర ప్రాంతాల్లోని పెద్ద ఆసుపత్రులకు సులభంగా రాగలుగుతున్నారని తెలుసుకుని తాను ఎంతో సంతోషించానని మంత్రి సభకు వివరించారు.

## స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా అడుగులు

మహిళ ఆర్థికంగా స్థిరపడినప్పుడే ఆ కుటుంబం బాగుపడుతుందని సత్యకుమార్ యాదవ్ నొక్కిచెప్పారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర' నిర్మాణానికి అహర్నిశలు విశేషకృషి చేస్తుంటే, దేశ రాజధానిలో ప్రధాని మోడీ 2047 నాటికి 'వికసిత భారత్' కలను సాకారం చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. తలసరి ఆదా యం పెంచి పేదరికంలేని సమాజాన్ని నిర్మించే ఈ మహత్తర యజ్ఞంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి సభాపూర్వకంగా పిలుపునిచ్చారు.

## ప్రధాని మోడీ చలవే: బాబూ మోహన్



విజయవాడ: పారిశుద్ధ్య కార్మికులను దైవసమానంగా భావించి, వారి కాళ్లు కడిగిన అరుదైన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని ప్రముఖ సినీ నటులు, మాజీ మంత్రి శ్రీ బాబూ మోహన్ స్పష్టం చేశారు. విజయవాడలో బీజేపీ నాయకుడు పనతల సురేష్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో ఆయన ఉత్సాహం గా పాల్గొన్నారు. కులాలు, వృత్తుల ఆధారంగా శ్రమజీవులను చిన్నచూపు చూసే ఈ సమాజంలో, ప్రధాని మోడీ వారికి అత్యున్నత గౌరవాన్ని కల్పించారని ఆయన ప్రశంసించారు. ఆ మహానుభావుడి చిత్రపటం సాక్షిగా పారిశుద్ధ్య సోదరీమణులకు చీరలు పంపిణీ చేయడం తనకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులను ఈ విధంగా సత్కరించడం ఎంతో సంతోషకరమన్నారు.

**వరుసగా పది సినిమాలతో బిజీ:** మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన తర్వాత సరైన పాత్రలు రాకపోవడంతోనే తాను ఇన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్నట్లు బాబూ మోహన్ స్పష్టం చేశారు. ఇటీవల ఒక మంచి కథతో అడుగుపెట్టానని, చూస్తుండగానే ఒకేసారి పది సినిమాల అవకాశాలు వచ్చాయన్నారు. ఆ పది చిత్రాల షూటింగ్‌లను రాత్రింబవళ్లు కష్టపడి నిన్నటితోనే పూర్తి చేశానని వెల్లడించారు. ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, పారిశుద్ధ్య మహిళల సన్మా నం అనగానే మిగతా పనులన్నీ పక్కనపెట్టి ఈ కార్యక్రమానికి తరలివచ్చానన్నారు. తన పెద్ద కుమారుడి జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బాబూ మోహన్ సభలో ప్రకటించారు. ఈ నెల 21, 22 తేదీల్లో సుమారు పది వేల మంది పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపి ణీ చేయనున్నట్లు తెలిపారు. ఆ శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లు ఎన్నో ఉన్నందున తాను త్వరగా వెళుతున్నట్లు ఆయన సభికులకు వివరించారు.

# పారిశుద్ధ్య కార్మికులు చట్టసభల్లో అడుగుపెట్టాలి-మాధవ్



సమాజ ఆరోగ్య రక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమైనదని, వారి అంకితభావం వల్లే నేడు ప్రజలంతా సురక్షితంగా జీవిస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ స్పష్టంచేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులను సత్కరించేందుకు నిర్వహించిన ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ఉత్సాహభరితంగా ప్రసంగించారు. వీధులను పరిశుభ్రంగా ఉంచడంలో వారు చూపిస్తున్న చొరవను, త్యాగాలను ఆయన ముక్తకంఠంతో ప్రశంసించారు. మార్చి ఎనిమిదవ తేదీన ప్రారంభమైన పారిశుద్ధ్య మహిళా కార్మికుల సన్మాన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులపాటు దిగ్విజయంగా నిర్వహించిన ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ పనతల సురేష్, ఇతర రాష్ట్ర స్థాయి పదాధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ తరహా కార్యక్రమాలు సమాజంలోని ప్రతిపౌరుడికీ గొప్పస్ఫూర్తిని రగిలిస్తాయని కొనియాడారు. ఈ విశేష కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరుకావడం విశేషం. ప్రజల ఆరోగ్యాన్నికాపాడే మంత్రివర్యులు స్వయంగా ప్రజల ఆరోగ్యంకోసం క్షేత్ర స్థాయిలో శ్రమించే కార్మికుల సమ్మేళనానికి రావడం అత్యంత అదృష్టమని ఆయన ప్రశంసించారు. బాబూ మోహన్ వంటి దిగ్గజ స్టార్ హాస్యనటులు ఈ సభలో పాల్గొనడం సభకు ఉత్సాహం తెచ్చిందన్నారు. బ్రహ్మానందం, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్ లాంటి నటులు తమహాస్యంతో అనారోగ్యాన్ని సైతం మటమాయం చేస్తారని శ్రీ మాధవ్ ఈ సందర్భంగా చమత్కరించారు.

సమాజంలో మహిళను గౌరవించడం ద్వారానే యావత్ జాతికి అత్యున్నత గౌరవం దక్కుతుందని శ్రీ మాధవ్ ఉద్ఘాటించారు. కేవలం మార్చి ఎనిమిదవ తేదీనే కాకుండా సంవత్సరంలోని ప్రతి రోజూ మహిళలను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. మహిళను ఆదిపరా శక్తిగా వర్ణిస్తూ, ఆమెసృష్టికి ప్రతిరూపమని ఆయన పేర్కొన్నారు. మహిళను గుర్తించని, గౌరవించని నాడు సృష్టి మనుగడే పరిసమాప్తమవుతుందని సభికులకు గుర్తుచేశారు. 'యా దేవి సర్వ భూతేషు శక్తి రూపేణ సంస్థితా' అనే రుగ్వేద శ్లోకాన్ని ఉటంకిస్తూ, ప్రకృతి అంతా మాతృత్వంతో నిండి ఉందని వివరించారు. మహిళ ఏ విధంగా మాతృ రూపంలో ఉంటుందో, అదే తరహాలో పారిశుద్ధ్య మహిళా కార్మికులు తమపని ద్వారా సమాజానికి తల్లిలాంటి సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. అటువంటి మహిళాశక్తిని తక్కువ అంచనా వేయకూడదని, వారి సేవలకు వెలకట్టలేమని ఆయన స్పష్టంచేశారు. మాతృత్వానికి ఇంతటి గొప్ప స్థానం ఇచ్చిన సంస్కృతి ప్రపంచంలో మరెక్కడా లేదని, ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే నేడు ఈ సన్మాన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

సమాజంలో ఒకప్పుడు పారిశుద్ధ్య వృత్తిని తక్కువచేసి చూసే అంటరానితనపు సంస్కృతి ఉండేదని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లాంటి మహానుభావుల కృషితో ఆవివక్షపై అలుపెరగని పోరాటం జరిగిందని ఆయన గుర్తుచేశా



రు. ప్రస్తుత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో పారిశుద్ధ్య కార్మికులకు దేశచరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా అత్యున్నత గౌరవం దక్కుతోందని శ్రీ మాధవ్ హర్షం వ్యక్తంచేశారు. పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి సత్కరించిన ఏకైక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రమేనని, ఆ ఒక్క ఘటనతో దేశం మొత్తం వారి వైపు చూసేలా చేశారని గుర్తుచేశారు. మోడీ గారి హయాంలోనే వారి వేతనాల పెంపు కూడా సాధ్యమైందన్నారు. కార్మికులు ఇకపై తమ చేతులతో మురుగును శుభ్రం చేసే దుస్థితి ఉండకూడదన్న సదుద్దేశంతో 'నేషనల్ మిషన్ ఫర్ మెకనైజేషన్' కింద 'నమస్తే' అనే వినూత్న పథకాన్ని కేంద్రం తీసుకొచ్చిందన్నారు. మున్సిపాలిటీలు, పంచాయతీల్లో చీపుర్ల వాడకం నుంచి డ్రైనేజీ క్లీనింగ్‌వరకు మొత్తం పనులను యంత్రాలద్వారానే సులువుగా చేసే సౌకర్యం త్వరలోనే పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాబోతోందని హామీఇచ్చారు. ప్రతి పారిశుద్ధ్య కార్మికుడికి 'ఆయుష్మాన్ భారత్'కింద హెల్త్ కార్డులు అందించి వారి జీవితాల్లో కేంద్రం వెలుగులు నింపిందన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఆదుకునేందుకు జీవన జ్యోతి యోజన ద్వారా ఉచితంగా ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించిందని వివరించారు. కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం సబ్బులు, గ్లోవ్స్ లాంటి రక్షణ పరికరాలను తప్పనిసరిగా అందించేలా స్థానిక సంస్థలకు నిధులు కేటాయించామని ఆయన సభాముఖంగా తెలియజేశారు.

## 6 వేల మంది కార్మికులను సన్మానించాం - పనతల సురేష్



ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6000 పైగా పారిశుద్ధ్య మహిళా కార్మికులని సన్మానించి, ఈరోజు ముగింపు కార్యక్రమాన్ని విజయవాడలో పెట్టాము. నరేంద్ర మోడీ గారు ప్రధాని అయిన తర్వాత పారిశుద్ధ్య మహిళా కార్మికుల కాళ్లు కడిగి సన్మానించారు. ఆయన స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. పీవీఎన్ మాధవ్ గారు, మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు మమ్మల్ని ముందుకు నడిపి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. గతంలో లేబర్ మంత్రిగా పనిచేసిన బాబు మోహన్ గారి చేతుల మీదుగా సన్మానం చేయడం ఆనందదాయకం, జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ గారికి ధన్యవాదాలు. ప్రతిరోజు దుర్వాసన పీల్చుకొని పారిశుద్ధ్య కార్మికులు ప్రజలందరికీ సువాసనని ఇస్తున్నారు.

## విపత్కర పరిస్థితుల్లో సైతం

ప్రత్యేకించి కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా చేసిన సేవలు అనన్యసామాన్యమైనవని ఆయన కీర్తించారు. ఆనాడు వారు నిరంతరం శ్రమించకపోయిఉంటే ప్రపంచం మొత్తం ఒక పెద్ద శ్మశానంగా మారిపోయేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ప్రాణత్యాగాలను, నిస్వార్థ సేవలను ప్రతి ఒక్కరూ సదా స్మరించుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు కేవలం వీధులను శుభ్రం చేయడానికే పరిమితం కాకూడదని, రాజకీయంగా కూడా అత్యున్నత స్థాయికి ఎదగాలని శ్రీ మాధవ్ పిలుపునిచ్చారు. చీరలు, జ్ఞాపికలు ఇచ్చి సత్కరించడం వారిసేవలకు కేవలం ఒకప్రాథమిక గుర్తింపు మాత్రమేనని, సమాజం మొత్తం వారిని గుండెల్లో పెట్టుకుని గౌరవించేకాలం ఆసన్నమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కార్మికులు స్వయంగా పోటీచేసి, ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. భారతీయ జనతా పార్టీ వారికి పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తుందని ఆయన గట్టి భరోసా ఇచ్చారు.



# శివుడి వారసులు డప్పు కళాకారులు - మాధవ్



యపడ్డారని ప్రశంసించారు. మానవజాతి నాగరికత డప్పు శబ్దంద్వాఆరానే ప్రారంభమైందన్నారు. డప్పు చాలా ప్రాధాన్యత కలిగిందని, డప్పుని మనం పరమశివుడితో పోలుస్తామన్నారు. ప్రపంచాన్ని లయబద్ధంగా ఉంచడానికి. ఒక స్వరంతో ప్రపంచాన్ని నడపడం కోసం పరమశివుడు డమరుకాన్ని వాయించేవాడు. ఆ విధంగా మనమందరం పరమ శివుడి వారసులం. మానవ మనుగడకు కృషి చేసిన డప్పు కళాకారులకు మాత్రం అన్యాయం జరిగింది.

## డప్పు కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశం

డుప్పుకళాకారుల అభ్యున్నతికి భాజపా విశేష కృషి చేస్తుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఎస్సీమోర్చా ఆధ్వర్యంలో డప్పు కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన ఇలా మాట్లాడారు.. మానవ జాతి మనుగడ డప్పు కళాకారుల పైనే ఆధారపడి ఉందని అన్నారు. వేట సమయంలో డప్పు ఆలంబనంగా మారి జంతువుల నుంచి రక్షణ లభించేదని ఈ రకంగా ఆదిమానవ యుగం నుంచే డప్పు వాడకం ప్రారంభమైందన్నారు. డప్పు వాడటం వల్లే ఈ రోజు మానవులు బతికి ఉన్నారని లేకుంటే క్రూరజంతువులకు బలయ్యేవారని చెప్పారు. ఆ విధంగా జంతువులను భయపెట్టి వాటిని వేటాడి మానవ జాతి మనుగడకు డప్పు కళాకారులు సహా మిగతా వాళ్లంతా, కూడా జంతువులని వేటాడి వాటి మాంసంతిని నాగరికతగా ముందుకు వెళ్లిపోయారు కానీ వీరు మాత్రమే అక్కడే ఉండిపోయారన్నారు. సమాజంలో డప్పు కళాకారులను గుర్తించకపోవడం, అంటరాని వారిగా చూడడం ఇప్పటికి సుమారు 21 శతాబ్దాల్లో కొనసాగించడం చాలా దారుణమని అన్నారు.

**ఎస్సీ మోర్చా చొరవ**






అందుకే వారికి తగిన హోదా, గౌరవం కల్పించాలనే ఆలోచనతో ఈ రోజు డప్పు కళాకారుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో, ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులు పడతల సురేష్ నాయకత్వంలో నిర్వహించడం అభినందనీయం. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో పెద్దఎత్తున రాష్ట్రవ్యాప్తంగా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అన్ని ప్రాంతాలకు సంబంధించిన డప్పు కళాకారుల సంఘాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్.డి. విల్సన్ గారు (తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్), డప్పు కళాకారులు పరిగొంట జ్యోతి గారు, బుల్లు రాజారావు గారు (చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు), మైనారిటీ మోర్చా నాయకులు భాషాగారికి ధన్యవాదాలు

**తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.**

ఆది మానవుడి కాలం నుండి సమాజానికి దిక్సూచిగాఉన్న ఈ వాయిద్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. అంటరానితనంతో ముడిపడి ఉన్న ఈ వివక్షను రూపుమాపడానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడుతూ, వారికి సరైన గుర్తింపు, గౌరవం దక్కేలా చూడాలి. త్వరలో 5,000 మంది డప్పు కళాకారులతో రాష్ట్రస్థాయిలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించనున్నాం. వారికి పెన్షన్లు, గుర్తింపు కార్డులతో పాటు గ్రామ పంచాయతీలు, దేవాలయాల్లో స్థానం కల్పించాలని కోరుతున్నాం. ప్రస్తుతం వాడుతున్న ప్లాస్టిక్ డప్పుల స్థానంలో, తిరిగి సాంప్రదాయబద్ధమైన చేసిన డప్పులను ప్రోత్సహించాలి.

**భవిష్యత్తు లక్ష్యాలు:**

దేశంలో అత్యధికంగా వాయించే వాద్యం మన డప్పు. ఈ వాద్యానికి సంస్కృతికి సారథ్యం వహించే నాయకత్వం డప్పు కళాకారులదే. కళాకారులకు పెన్షన్లు అందేలా చూడాలి. బాల కళాకారులు, మహిళా కళాకారుల బృందాలను కూడా ప్రోత్సహించాలి. మన సంస్కృతిని, చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆలోచనలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలి.

నరేంద్ర మోడీ గారి నాయకత్వం, సాంస్కృతిక స్ఫూర్తి: బగుడు, బలహీన వర్గాల కళలు, సంస్కృతి, చరిత్రలపట్ల మనకు అనేక సంవత్సరాలుగా సరైన అవగాహన లేదు. బయటి వ్యక్తులు వచ్చి మనల్ని పక్కదారి పట్టించి మన మనస్సులలో లేనిపోని వైషమ్యాలు సృష్టించారు. దానినుంచి మనం బయటికి రావాలి. దేశ చరిత్రలో మన సంస్కృతికి చట్టబద్ధత, ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు విశేష కృషి చేస్తున్నారు. ఒక సామాన్య టీ కొట్టులో పనిచేసిన నేపథ్యం ఉన్న ఆయనకు మనలాంటి సామాన్యుల కష్టాలు తెలుసు కాబట్టే ఆ స్థాయికి ఎదగగలిగారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపనతల సురేష్ మాట్లాడుతూ, డప్పు కళాకారుల సమస్యల పరిష్కారంపై ఎస్సీమోర్చా దృష్టిసారించిందన్నారు. డప్పు కళాకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంస్కృత తెలుగు అకాడమీ చైర్మన్ ఆర్.డి. విల్సన్ మాట్లాడుతూ, డప్పు వాయిద్య కళాకారుల సమస్యలపై తమ వంతు గొంతుకగా నిలుస్తామని తెలిపారు. దేశసంస్కృతిలో డప్పు కళాకారులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు

# కుమ్మరి సామాజిక వర్గ అభ్యున్నతిపై భాజపాకు చిత్తశుద్ధి

## విజయవాడలో ఘనంగా శాలివాహన జయంతి ఉత్సవాలు:




భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి, కవయిత్రి మొల్ల సాంస్కృతిక వైభవం పేరుతో నిర్వహించిన కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. కార్యకమానికి ప్రధాన వక్తగా హాజరైన శ్రీ పి.వి.ఎన్. మాధవ్ కుమ్మరి సామాజిక వర్గ విశిష్టతను, వారి అద్భుతమైన చారిత్రక నేపథ్యాన్ని సభికులకు సోదాహరణంగా వివరించారు. సృష్టికి, స్థితికి, లయకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన మట్టితో ముడిపడి ఉన్న కుమ్మరివృత్తి కేవలం ఒకసాధారణ చేతివృత్తి ఎంతమాత్రం కాదని, అది సాక్షాత్తూ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల సజీవప్రతిరూపమని ఆయన కీర్తించారు. ప్రాణికోటికి జీవంపోసే మట్టిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న శాలివాహనులు, ప్రజాపతులు సమాజంలో సృష్టికర్తల వంశజులని ఆయన స్పష్టంచేశారు. ప్రాచీన భారత దేశం విదేశీయులైన శకులదండయాత్రల బారి నపడి దేశం బానిసత్వంలోకి జారుకుంటున్న విపత్కర పరిస్థితుల్లో శాలివాహన చక్రవర్తి ఎంతో వీరోచితంగా పోరాడి ఆ శకులను పారద్రోలారని ఆయన గుర్తుచేశారు. సామాన్య కుమ్మరి ఇంటపుట్టి మహా సామ్రాజ్యాధినేతగా ఎదిగిన ఆ చక్రవర్తి, ఆసేతు హిమాచలం వరకు ఉన్న దేశాన్ని పద్దెనిమిది విభిన్న రాజ్యాలుగా విభజించి సుస్థిరమైన పాలనను అందించారని కొనియాడారు. ఆయన సాధించిన ఆ అపూర్వ విజయానికి ప్రతీకగానే క్రీస్తుపూర్వం డెబ్బై ఎనిమిదవ సంవత్సరంలో శాలివాహన శకం ఉద్భవించిందని, నేటికీ ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో పంచాంగ శ్రవణం ఆ మహనీయుని పేరుతోనే మొదలవుతుందని సగర్వంగా ప్రకటించారు. మానవుడు అనాగరికంగా జీవిస్తున్న తొలిరోజుల్లో మట్టిని కుండగా మలిచి అందులో ఆహారాన్ని వండుకునితినే అద్భుత విధానాన్ని నేర్పించిన ఘనత కుమ్మరులదేనని ఆయన ప్రశంసించారు. ఈగొప్ప ఆవిష్కరణే మానవ మేధోవికాసానికి, భాష, నాగరికతల ఆవిర్భావానికి బలమైన పునాది వేసిందని చారిత్రక సత్యాలను సభ ముందుంచారు.

మానవ జీవితంలోని ప్రతి ముఖ్య ఘట్టంతో మట్టికి ఉన్న అవినాభావ సంబంధాన్ని మాధవ్ విపులీకరించారు. హిందూ దేవాలయ వ్యవస్థలో కుమ్మరి వృత్తికి అత్యంత పవిత్రమైన ప్రాధాన్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. శ్రీవారి ఆలయం మొదలుకొని సమస్త వైష్ణవ దేవాలయాలలో స్వామివారికి సమర్పించే తొలి నైవేద్యం కేవలం మట్టిపాత్రలోనే జరగాలన్న నియమం నేటికీ అమల్లోఉందని గుర్తుచేశారు. బలిపీఠంమీద సమర్పించే పులగం అయినా, తెల్లవారుజామున స్వామివారి మేల్కొలుపు సమయంలో కవ్వంతో చిలికిన వెన్న అయినా మట్టి కుండలో ఉంచితేనే అదినైవేద్యంగా పరిగణించబడుతుందని ఆయన విశదీకరించారు. షోడశ సంస్కారాలలో భాగమైన పుట్టుక, పెళ్లి, మరణంలాంటి ప్రతిదశలోనూ కుండ లేకుండా ఏ కార్యక్రమం పూర్తికాదని చెబుతూ మట్టి పాత్రల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఇంతటి పవిత్రమైన వృత్తిని దైవకార్యాలకు అత్యంత దగ్గరైనదిగా పరిగణించాలే తప్ప, అంటరానితనం పేరిటవారిని ఆలయాలకు దూరం చేయ



డం ఏమాత్రం తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మట్టిలో సహజంగానే విషాన్ని హరించి అమృతాన్ని ప్రసాదించే అద్భుతమైన గుణం ఉందని, మట్టికుండలో ఏదివండినా అది అమృతంలా మారుతుందని ఆయన పేర్కొన్నారు. భూమాతను తెలుగులో 'వసుధ' అని పిలుస్తారని, వా అంటే బంగారం, సుధ అంటే అమృతం అని వివరిస్తూ ఎప్పుడూ మంచిని మాత్రమే ఇచ్చే భూమిని రసాయనాలతో, విషపూరితమైన చెరువులతో నాశనం చేస్తున్న నేటి పరిస్థితుల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిని దైవంగా భావించే గొప్పసనాతన సంస్కృతి మనదని, అందులో భాగమైన నేలతల్లిని కాపాడుకోవాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు.

కుమ్మరి సామాజిక వర్గ అభ్యున్నతికి, వృత్తిగత భద్రతకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మాధవ్ సభలో హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ల చొరవతో శాసనసభలో 'ఇంటింటా స్వదేశీ, ప్రతి ఇంటాస్వదేశీ' అనే చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఈ తీర్మానం ముఖ్యఉద్దేశం చేతివృత్తుల వారిని ప్రోత్సహించడమేనని, ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, వాటి స్థానంలో మట్టిబాటిల్స్, కూల్ క్యాన్స్‌లు, పెద్దబానలు వినియోగించేలా ఒక బృహత్తర ప్రణాళికను అమలు చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రమే కాకుండా దేవాలయాల అవసరాలకు సైతం నేరుగా కుమ్మరులవద్దే మట్టి పాత్రలు కొనుగోలు చేసేలా ఒకపటిష్టమైన వ్యవస్థను నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. కుమ్మరులు ఎదుర్కొంటున్న ప్రధానసమస్య అయిన మట్టిలభ్యతను పరిష్కరించేందుకు, గతంలో జారీ చేసిన జీఓ నెంబర్ 1076ను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని స్పష్టంచేశారు. మట్టి లభించే ప్రాంతాలను కేవలం ఈవృత్తి వారికే కేటాయించేలా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కుమ్మరి కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులనుగుర్తించి ప్రతి ఒక్కరికీ విద్యుత్‌తో నడిచే సారెలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యాచరణ రూపొందిస్తున్నాయని వివరించారు. విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్తం విజయవాడలో హాస్టల్ నిర్మాణంతో పాటు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సంఘం నాయకులు వెంటనే సమగ్రమైన ప్రతిపాదనతో ముందుకు రావాలని ఆయన సూచించారు.




తెలుగు సాహిత్యానికి విశేష సేవలందించిన మహా కవయిత్రి, కుమ్మరి బిడ్డ అయిన మొల్లమాంబ గొప్పతనాన్ని మాధవ్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా స్మరించుకున్నారు. కఠినమైన సంస్కృత పదాలతో నిండిన రామాయణాన్ని సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యేలా స్వచ్ఛమైన తెలుగు వ్యవహార శైలిలో రచించిన ఘనత ఆమెకే దక్కుతుందని ఆయన కీర్తించారు. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులు వేసిన ఎన్నో క్లిష్టమైన ప్రశ్నలకు అత్యంత ధీటుగా సమాధానాలు ఇచ్చిన గొప్ప మేధావి ఆమె అని ప్రశంసించారు. శివభక్తురాలైన

మొల్లమాంబ తన చివరిరోజుల్లో శ్రీశైలం చేరు కుని, తొంభై నాలుగేళ్ల వయసు వరకు అక్కడి భక్తులకు నిస్వార్థంగా సేవలు చేస్తూ తరించారని ఆయన గుర్తుచేశారు. ఇంతటి అద్భుతమైన చరిత్ర కలిగిన మొల్లమాంబ విగ్రహాలను శ్రీశైలంలో భక్తులు దర్శించుకునే చోట, ఒంటిమిట్ట తదితర ప్రముఖ రామాలయాలన్నింటిలో విధిగా ప్రతిష్ఠించాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే తరాలకు ఆమె చరిత్ర తెలియాలంటే తెలుగు మాధ్యమాన్ని విద్యాసంస్థల్లో బలోపేతం చేయాల్సిన కనీస బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. కుమ్మరులు రాష్ట్రంలోని మొత్తం నూట డెబ్బై ఐదు నియోజకవర్గాలలో విస్తరించి ఉన్నారని, తమమధ్య ఉన్న చిన్నచిన్న భేదాభిప్రాయాలను పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు సాగితేనే రాజకీయ అధికారంతో పాటు సామాజిక గౌరవం సిద్ధిస్తుందని ఆయన దిశానిర్దేశం చేశారు. ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు. కుమ్మరిసంఘాల నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్షులు సమష్టిగా కృషిచేయడం వల్లే ఈ శాలివాహన జయంతి ఉత్సవాలు ఇంతటి ఘన విజయం సాధించాయని హర్షం వ్యక్తంచేస్తూ, ఈ స్ఫూర్తి భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్ మాట్లాడుతూ, శాలివాహనుడు భారత దేశపు సంస్కృతి, చరిత్రను ఇనుమడింపచేసిన , పోరాట యోధుడిగా, విజయవంతమైన గొప్ప చక్రవర్తిగా పేర్కొన్నారు.  మొల్ల గొప్ప కవయిత్రి. దేశీయ సంపదతో, భాషా సంపదతో గొప్ప సాంస్కృతిక వైభవాన్ని తెలుగు సాహిత్యంలో నెలకొల్పినటువంటి గొప్పరచయిత్రి. ఈ రోజున వారిరువురి సాంస్కృతిక వైభవం పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. మట్టి ఆధారంగా జీవించేటువంటి భారతీయ నాగరికత గురించి మనంచెప్పుకోవాలి. దానికి సంబంధించిన కుమ్మరి శాలివాహనులకు సంబంధించిన ఉత్పత్తుల ప్రదర్శననుకూడా ఈ ప్రాంగణంలో పెట్టడం జరిగింది. ఈ అద్భుతమైన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ పేరేపి ఈశ్వరరావు మాట్లాడుతూ శాలివాహన జయంతిని ఇంత వైభవంగా ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. వృత్తిపరంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న మనందరం కులం చెప్పుకోవడంలో వెనకబాటుతనంలో ఉన్నాం. ఎవరైనా సరే మన వృత్తిని చేసుకుంటూ సమాజంలో బతుకుతున్నాం, కానీ రాజకీయం అనగానే మనకి స్థానం దొరకడం లేదు. బి.సి.లకి ప్రాధాన్యతనిచ్చి చట్టసభల్లో ఉంచిన ఘనత శ్రీ నందమూరి తారక రామారావుగారికి, ఆ తర్వాత ఆ విధానాన్ని కొనసాగిస్తున్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,  కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. ఈరోజు కేంద్రంలో కూడా రాష్ట్రానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ప్రధానమంత్రి మోడీ గారికి ధన్యవాదాలు. భవిష్యత్తులో మనకి కూడా కనీసం ఒక 3 ఎమ్మెల్సీ స్థానాలు, అసెంబ్లీ స్థానాలు ఇస్తే మన కులాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. "

కుమ్మరి శాలివాహన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఐలాపురం భాస్కర శ్రీనివాస్ మాట్లాడుతూ కుమ్మరులను రాష్ట్రంలో ఒక తాటిపైకి తెచ్చి, శాలివాహన చక్రవర్తి ఒకాయన ఉన్నాడని,



మొల్లమాంబ ఒక ఆడబిడ్డ ఉన్నదని చరిత్రలో ఉన్న విషయాన్ని బయటకు తీసి, సాంస్కృతిక వైభవంగా తీసుకువచ్చి నలుగురికి తెలియ జేసేలా చేసిన బీజేపీ నాయకత్వానికి, ముఖ్యం గా పి.వి.ఎన్ మాధవ్‌గారికి కృతజ్ఞతలు. ఈ విషయం కేవలం మాకే కాకుండా అన్ని వర్గాల కు కూడా ఉపయోగపడేలా చేయడం సంతోష దాయకమని అన్నారు.



శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ మడపాకల శ్రీనివాస్ మాట్లాడుతూ, శాలివా హన చక్రవర్తి వారసులుగా, మొల్లమాంబ వారసులుగా మనం ఈ కులంలో పుట్టినందుకు చాలా సంతోషపడుతున్నాము. కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి. నాకు ఈ అవకాశం ఇచ్చిన బీజేపీ నాయకత్వానికి మరొకసారి ధన్యవాదాలు." తెలియచేశారు.

కుమ్మరి శాలివాహన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ పారేళ్ళ బసవేశ్వరరావు మాట్లడుతూ, "ఈనాటి శాలివాహన చక్రవర్తి, కవయిత్రి మొల్ల సాంస్కృతిక వైభవం అనే ఈ పేరులోనే ఒక తెలియని వైబ్రేషన్ క్రియేట్ చేసి, కుమ్మరుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ గారికి, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. కుమ్మరులు తయారు చేసిన మట్టివస్తువుల ద్వారానే చరిత్రకు ప్రామాణికత ఏర్పడింది. ఎక్కడైనా మట్టిపాత్రలు దొరకకపోతే ఈరోజు సృష్టి, చరిత్రే లేదు. మన కులవృత్తి అంతరించిపోకుండా మనం కాపాడు కోవాలి. మనకి రాజ్యాధికారంలో వాటా దక్కితే నే కింది స్థాయిలోఉన్న కుమ్మరులకు మేలు చేయడానికి అవకాశాలు ఉంటాయని చెప్పారు. వేదికపై నాయకులను ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంఠమనేని శ్రీనివాస్ పభికులకు పరిచయం చేశారు. .

భాజపా రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీ నాగోతు రమేష్ నాయుడు, ఎన్టీఆర్‌జిల్లా బీజేపీ అధ్యక్షు లు శ్రీ అడ్డూరి శ్రీరామ్, భాజపా గుంటూరు జిల్లో అధ్యక్షులు శ్రీ చెరుకూరి తిరుపతిరావు , పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు శశికుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు సగ్గం శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ విజయ్ కుమార్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాస్, కుమ్మరి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల నాగేంద్ర, కుమ్మరి శాలివాహన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గొల్లపల్లి లలిత్ ప్రజాపతి గారికి, కుమ్మరి శాలివాహన సంఘ సీనియర్ నాయకులు డాక్టర్ ఎం.వి.ఎస్.ఎన్ మూర్తి, "కుమ్మరి శాలివాహన యువ లీడర్, పాలకొల్లుకు చెందిన వెంకట రమణ, కుమ్మరి శాలివాహన పశ్చిమ గోదావరి జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.ఎన్.ఆర్ రాకేష్ బాబు, గుంటూరు జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు ఇందూరి శివరామ నాయుడు, వాజ్‌పేయి గారి విగ్రహ శిల్పి కుమార్ వడియార్, శ్రీశైల దేవస్థానం శాలివాహన అన్నదాన సత్రం చైర్మన్ మోహన్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చొప్పడి కృష్ణమోహన్ ముదిరాజ్, నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు వేదికను అలంకరించారు.



# అనంతశక్తి రూపం మహిళ - మాధవ్



మహిళలకు గౌరవం ఇవ్వడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అన్నారు. మన భాషలో "స్త్రీ" అనే ఒక్కపదానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, తెలుగు భాష మాట్లాడటం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు ఎప్పుడైతే బాధపడతారో అప్పుడే సమాజంలో కలహాలు, యుద్ధాలు వస్తాయని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ "స్వస్థ నారి" నినాదంతో మహిళా సాధికారతకోసం ముందుకు వెళుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలను కించపరిచే విధంగా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించిన ఆయన, అలాంటి ధోరణి కారణంగానే 2024 ఎన్నికల్లో వారికి కేవలం 11 సీట్లు వచ్చాయని అన్నారు. వారి ప్రవర్తనలో మార్పురాకపోతే వచ్చే ఎన్నికల్లో ఆ సీట్లుకూడా ప్రజలు ఇవ్వబోరని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భాజపా మహిళా మోర్చా, విశ్వ ఆయుర్వేద పరిషత్తు ఆంధ్రవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని గుంటూరు హిందూ ఫార్మసీ కాలేజీలో "శ్రీ శక్తి పంచకం" కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధామాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రినేటల్, పోస్ట్ నేటల్ కేర్ పై ప్రదర్శన, అవగాహన కార్యక్రమాలతో పాటు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్నిగ్ధ ఆయుర్వేదిక్ హాస్పిటల్, భాస్కర ఆయుర్వేద వైద్యశాల వైద్యులు ఉచిత కన్సల్టేషన్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాజ్యసభ సభ్యులు శ్రీ పాక సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ, స్త్రీ అనంతమైన శక్తికిప్రతీక అని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీ పాత్ర అత్యంత ప్రత్యేకమైందని, ప్రతి కుటుంబానికి స్త్రీనే కేంద్రబిందువని అన్నారు. ప్రేమ, ఆదరణ, కుటుంబ నిర్వహణ, గురుత్వ బాధ్యతలన్నీ మహిళ చేతుల్లోనే ఉంటాయని తెలిపారు. మహిళల ఆరోగ్య రక్షణకు, సురక్షిత మాతృత్వానికి, సమతుల ఆహారం, రక్తహీనత నివారణ, చట్టపరమైన రక్షణ, మాన



# మహిళలకు పెద్దపీట వేసింది మోదీనే




మహిళలకు పెద్ద పీట వేసింది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాత్రమేనని మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషితా రాజు పేర్కొన్నారు. మహిళ శక్తి మంతంగా ఉంటేనే కుటుంబం బాగుంటుందని చెప్పారు. విజయవాడలోని ఐవీ ప్యాలెస్‌లో భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిషితా రాజు మాట్లాడుతూ.. దేశంలో పురాణకాలం నుంచి మహిళకు గౌరవం ఇస్తున్నారని తెలిపారు. దేవుళ్లు కూడా వారి జీవిత భాగస్వాములకు ఎంతటి ప్రాధాన్యం ఇచ్చారో మనందరికీ తెలుసని గుర్తు చేశారు. విష్ణు మూర్తి ఏకంగా లక్ష్మీదేవిని తన హృదయంలో పెట్టుకున్నారని చెప్పారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి. ఎన్.మాధవ్.. 'స్త్రీ శక్తి పంచకం' అనే నినాదంతో ఈ ఏడాది మహిళా దినోత్సవంలో స్త్రీ ఆరోగ్యం – శారీరక, మానసిక దృఢత్వంపై దృష్టి సారిస్తూ ప్రచారం చేశారని తెలిపారు. ఇలాంటివి రాష్ట్రంలో 26 కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. దేశంలో ఆయుర్వేదం అత్యద్భుతమైన వైద్యవిధానమని, ఏ విధమైన దుష్ఫలితాలు లేని చక్కని చికిత్సలు దీనిలో ఉన్నాయని వివరించారు. శిశువు గర్భంలో ఉన్నప్పుడే అన్నీ నేర్చుకుంటారని.. అభిమన్యుడు తల్లి గర్భంలో ఉన్నప్పుడే పద్మవ్యూహం గురించి తెలుసుకున్నారన్నారు. తల్లీబిడ్డల ఆరోగ్య నికి ప్రధాని నరేంద్ర మోదీ అత్యధికంగా ప్రాధాన్యం ఇస్తున్నారని.. వారికి అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం మాట్లాడుతూ.. మహిళలు శక్తిమంతం కావాలని పురాణాల్లోనూ పెద్దపీట వేశారని చెప్పారు. డాక్టర్ సుందర్‌రాజ్ పెరుమాళ్ మాట్లాడుతూ.. ఆయుర్వేదంతో స్త్రీని ఆరోగ్యవంతురాలిగా చేయవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్త్రీని గౌరవించాలని, వాళ్లను సమాజం ప్రోత్సహించాలని కోరారు. తొలుత చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మజ అధ్యక్షత వహించారు. సమావేశంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిగురు పాటి లక్ష్మి, డాక్టర్ సాహితి, డాక్టర్ శ్రీబాల, రాష్ట్ర అధికార ప్రతినిధులు గాయత్రి, యామినీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సిక స్థైర్యం వంటి అంశాలపై సమాజం ప్రత్యేకశ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళా –పురుష సమన్వయం పెరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ, వెనుకబడిన వర్గాల మహిళలకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన కల్పించడమే నిజమైన సాధికారత అని అన్నారు. మహిళలకోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటి ద్వారా కోట్లాది మహిళలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాధామాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జూపూడి హైమావతమ్మ, మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ, యడ్లపాటి స్వరూపరాణి, బాలలత, డాక్టర్ చైతన్య, డాక్టర్ లక్ష్మీ శ్రావణి, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ గోపాలన్, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడ్డి నాగమల్లేశ్వరి యాదవ్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు పద్మజ, స్వాతి, ఉపాధ్యక్షులు స్వాతి, సాధువాని, వాణి వెంకట్, చాముండేశ్వరి, కార్యదర్శులు రమ్య, రాధిక, ఫర్జానా, కోశాధికారి డాక్టర్ స్రవంతి, జిల్లా నాయకురాలు విమలాదేవి, మంత్రి సుగుణ, కోలా రేణుకాదేవి, జూపూడి దుర్గాభవాని, రెడ్డి శివపార్వతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా 'మన ఊరు - మన జెండా''




భారతదేశ పునర్నిర్మాణమే ధ్యేయంగా, జాతీయ వాద రాజకీయ స్రవంతిలో తిరుగులేని శక్తిగా ఎదిగిన భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంస్థాగత బలోపేతం, గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'మన ఊరు – మన జెండా' పేరుతో రూపొందించిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 6వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అత్యంతఘనంగా ప్రారంభించనున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ తమ ప్రధానోపన్యాసంలో వివరించారు.

## 75 వసంతాల జాతీయవాద ప్రస్థానం

1980 ఏప్రిల్ 6న భారతీయ జనసంఘ్ తన రూపాన్ని మార్చుకుని భారతీయ జనతా పార్టీగా అవతరించిందన్నారు. ఒక ఆలోచనా పరంపరగా ప్రారంభమైన ఈ ప్రస్థానం నేడు 75 వసంతాలు పూర్తి చేసుకుంటోందని చెప్పారు. కేవలం ప్రపంచంలోనే అత్యంత భారీ సభ్యత్వం కలిగిన అతిపెద్ద రాజకీయ పార్టీగా మాత్రమే కాకుండా, దేశంలోని 20 రాష్ట్రాల్లో నేరుగా ప్రభుత్వాలను, మిత్రపక్షాలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాలను నడుపుతూ అత్యంత ప్రభావవంతమైన రాజకీయ శక్తిగా బీజేపీ ఆవిష్కృతమైందని చెప్పారు. ఈ అపారమైన స్ఫూర్తితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ఈ నూతన కార్యక్రమాన్ని రూపొందించినట్లు వెల్లడించారు. ఆయన ఇంకా ఇలా మాట్లాడారు.

## 'మన ఊరు - మన జెండా' ప్రధాన ఉద్దేశం

ఈ కార్యక్రమం కేవలం 16,000 పైచిలుకు గ్రామ పంచాయతీలలో పార్టీ జెండాను ఎగురవేయడానికి మాత్రమే పరిమితంకాదు. పదిమంది కార్యకర్తలు కలిసి జెండా ఆవిష్కరించడంతో పాటుగా, ఆయాగ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు జరిగిన మేలును కళ్లకు కట్టినట్లు వివరించడమే దీని ప్రధానఉద్దేశం. మహాత్మాగాంధీ కలలుగన్న 'గ్రామ స్వరాజ్యం', సర్వోదయ సిద్ధాంతాలతో పాటు సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన 'అంత్యోదయ' (సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి) సిద్ధాంతాల మేళవింపుతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నారు. గ్రామాల స్వావలంబన ద్వారానే దేశ వికాసం సాధ్యమన్నది ఈ ప్రాజెక్టు అంతరార్థం. ఒక చేతిలో బీజేపీ జెండా, మరో చేతిలో ఎన్డీఏ ఎజెండా పట్టుకుని కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లనున్నారు.

## రాష్ట్ర స్థాయి సమన్వయ బృందం

రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ మార్గదర్శకత్వంలో గత కొన్నినెలలుగా దీనిపై కసరత్తు జరుగుతోంది. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుండగా, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామి చీఫ్ ఎగ్జిక్యూటింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. అన్ని జిల్లాల మోర్చా అధ్యక్షులు దీని బాధ్యతలు తీసుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గారపాటి సీతారామాంజనేయులు, విశాఖ జిల్లాకు చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అదారి ఆనంద్, రాయలసీ

మకు చెందిన రాష్ట్ర కార్యదర్శి శ్రీ సందిరెడ్డి శ్రీనివాస్, గుంటూరుకు చెందిన శ్రీ బిట్ర శివన్నారాయణ తదితరులు ఈ రాష్ట్ర స్థాయి బృందంలో భాగస్వాములై అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేశారు.

### గ్రామాల రూపురేఖలు మార్చిన కేంద్ర పథకాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సింహభాగం నిధులు కేటాయిస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 1,78,000 గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. గ్రామంలోకి వచ్చే రహదారులతో పాటు అంతర్గత రోడ్లు, వాటి పక్కన మురుగు కాలువలు, పట్టణాల తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, ప్రతి వీధికి ఎల్ ఈ డీ లైట్లు ఏ విధంగా కేంద్ర నిధులతో సమకూరుతున్నాయో ప్రజలకు వివరిస్తారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు, పాఠశాలలు, వైద్యశాలలు, చివరకు స్మశాన వాటికల అభివృద్ధికి సైతం కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని ఈ వేదిక ద్వారా తెలియజేస్తారు.

ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)', ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, కమ్యూనిటీ టాయిలెట్ల నిర్మాణం, ఉచితగ్యాస్ కనెక్షన్లు కల్పించారు. 'జలజీవన్ మిషన్' ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని కుళాయిల ద్వారా అందిస్తున్నారు. ప్రస్తుతం జలజీవన్ మిషన్-2 ద్వారా దీన్ని మరింత విస్తృతం చేస్తున్నా రు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా ఉచిత బియ్యం పంపిణీ లాంటి పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లనున్నారు.

### అన్నదాతకు అండగా.. పారదర్శక పాలనగా

రైతుల సాధికారత కోసం 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేస్తున్నారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన, సాయిల్ హెల్త్ కార్డులు, పాడి రైతుల కోసం గోకుల్ షెడ్ల నిర్మాణం, ఉచిత మందుల పంపిణీ వంటి కేంద్ర ప్రభుత్వ విశేష కృషిని అన్నదాతలకు వివరిస్తారు.



అలాగే, 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాల్లోకి జమచేసే గొప్ప వ్యవస్థను ప్రధాని మోడీ తీసుకువచ్చారు. గత ప్రభుత్వం ఈ నిధులను దారి మళ్లించిన విషయాన్ని, ప్రస్తుత విధానంలో నేరుగా ఢిల్లీ నుంచి గ్రామాలకు నిధులు ఎలా చేరుతున్నాయనే వాస్తవాన్ని ప్రజలకు వివరిస్తారు. పారదర్శకతకోసం ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను సైతం అభివృద్ధి చేశారు. ఇందులో ప్రతి గ్రామానికి సంబంధించిన పురుషులు, మహిళల జనాభా వివరాలతోపాటు, ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల స్టాటిస్టికల్ డాటాను పొందుపరుస్తారు.

### 'చేరువ', 'జనతా వార్డు' తదితర వినూత్న కార్యక్రమాలు

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దాదాపు 168 పథకాలు ప్రతి పౌరుడి జీవితంపై సానుకూల ప్రభావం చూపుతున్నాయి. అర్హులైన గ్రామస్తులందరినీ ఈపథకాల్లో చేర్పించేందుకు "చేరువ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తీసుకుని, సంబంధిత మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి "జనతా వారధి" అనే వేదికను ఏర్పాటుచేశారు. ప్రతినెలా ప్రధాని మోడీ నిర్వహించే 'మన్ కీ బాత్' విశేషాలను సైతం ప్రజల దగ్గరకు తీసుకెళ్లి, ప్రధాని నేరుగా వారితో మాట్లాడుతున్నారనే భావనను కలిగిస్తారు.

'మన ఊరు - మన జెండా' తొలి దశ కార్యక్రమం ఏప్రిల్ 6న ప్రారంభమై అక్టోబర్ 21 (జనసంఘ్ ఆవిర్భావ దినోత్సవం) వరకు ఆరు నెలల పాటు నిరంతరాయంగా సాగుతుంది. ఈ వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలను కవర్ చేస్తారు. "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్" అనే నినాదంతో.. ప్రజలందరి ప్రయాస, భాగస్వామ్యంతోనే వికసిత భారతం అనే కల సాకారం అవుతుందని పార్టీ భావిస్తోంది. వికసిత గ్రామం ద్వారానే వికసిత ఆంధ్రప్రదేశ్, తద్వారా వికసిత భారతం సాధ్యమవుతుంది. గ్రామీణ ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ, క్షేత్ర స్థాయిలో ప్రతి కార్యకర్తను ఒక సక్రియ నాయకుడిగా మలచడానికి ఈ 'మన ఊరు - మన జెండా' ఒక బలమైన పునాది కానుంది.

# ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన




అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో చందనాద రెవెన్యూ పరిధిలో ఆర్సెలార్ మిట్టల్ – నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్లాంట్ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఈ శంకుస్థాపన స్టీల్‌ప్లాంట్‌కు మాత్రమే కాదని... స్టీల్‌సిటీ నిర్మాణం కోసమని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ మన రాష్ట్రానికి రావడం చాలామంచి పరిణామమని, అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతోపాటు రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్ ప్లాంట్ ఉపకరిస్తుందని అన్నారు. 20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఈ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నామని, ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమంది యువతకు ఉద్యోగాలు వస్తాయని వివరించారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రెండుదశల్లో ఇక్కడ నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కుఉత్పత్తి అవుతుందని, రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని వివరించారు. ఈ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుతోపాటు రూ. 11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మా

## ఏపీ పారిశ్రామిక ప్రస్థానంలో నవ శకానికి నాంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థా నంలో ఆర్సెలార్ మిత్తల్ నిప్పన్ స్టీల్ పరిశ్రమ శంకుస్థాపన ఒక ప్రధాన మైలురాయి అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రపంచ స్థాయి సమీకృత ఉక్కు కర్మాగారం దేశీయ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, జాతీయ మౌలిక సదు పాయాల వృద్ధికి ఎంతగానో దోహ దపడుతుంది. ఇంతటి భారీ ప్రాజెక్టుకు నాంది పలుకుతున్నందుకు ఏపీ రాష్ట్రానికి



ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ భారీ పరిశ్రమ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా స్థానిక యువతకు వేలాదిగా కొత్త ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వారి నైపుణ్యాల వృద్ధికి ఇది ఒక చక్కటి వేదిక అవుతుంది. అంతేకాకుండా, అనేక అనుబంధ చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ఊతమిస్తూ, భవిష్యత్తు పారిశ్రామిక ఆవిష్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక తిరుగులేని అగ్రగామిగా నిలబెడుతుందని తన సందేశంలో ఆకాంక్షించారు.

ణం జరుగుతుందని, 2028 నాటికి ప్లాంట్ లో మొదటిదశ ఉత్పత్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు. జాతీయ రహదారిని అనుసంధానిస్తూ నాలుగు వరుసల రహదారి పూర్తి అవుతుందన్నారు. ఈ పరిశ్రమకు ఇంతవేగంగా భూసేకరణ, అనుమతులను ఒక్క మన రాష్ట్రంలోనే ఇచ్చామన్నారు. దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం అందిస్తామని ప్రకటించారు.

ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ మాట్లాడుతూ నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలో ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు ఉంటాయని హామీ ఇస్తున్నామన్నారు.

## ఏపీ పారిశ్రామిక రంగం బలోపేతం
## కేంద్రమంత్రి కుమారస్వామి



ఆర్సెలార్ మిత్తల్ ఉక్కు కర్మాగారంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు బలోపేతం అవుతాయని, ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశాఖ మంత్రి

# ఏపీ పారిశ్రామిక ప్రగతిలో చారిత్రాత్మక ఘట్టం
# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

నక్కపల్లి, రాజయ్యపేట పరిసర ప్రాంతాల్లో ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ భారీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పునాదిరాయి వేయడం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో, అలాగే దేశ ఉక్కు రంగంలో ఒక సువర్ణాధ్యాయమని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఉద్ఘాటించారు. ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సుమారు 2,200 ఎకరాల భూమిని త్యాగం చేసిన రైతులకు ఆయన రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అమరావతి రైతుల త్యాగాలవల్ల అద్భుత రాజధాని ఎలా రూపు దిద్దుకుంటోందో, నేడు ఈ ప్రాంత రైతుల సహకారంతో ఇంతటి బృహత్తర ప్రాజెక్టు సాకారమవుతోందని ప్రశంసించారు. ఈ భారీ ప్రాజెక్టు ఏపీకి రావడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాత్ర అత్యంత కీల కమని మంత్రి వెల్లడించారు. 2019లో ఆదిత్య మిట్టల్‌తో జరిగిన ప్రాథమిక చర్చల అనంతరం, వేరొక రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు నిలిచిపోయిన వెంటనే తిరిగి మిట్టల్ సంస్థను సంప్రదించి ఏపీకి రప్పించడంలో లోకేష్ సఫలమయ్యారని కొనియాడారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కేవలం 18 నెలల్లోనే ప్రతిపాదనల నుంచి శంకుస్థాపన వరకు పనులు జరిగాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు చొరవతో తక్షణ భూ కేటాయింపులు జరిగాయని, అలాగే సీఎం స్వయంగా ప్రధానిని కలిసి, కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి సహకారంతో పర్యావరణ అనుమతులు, ఎన్ఎండీసీ స్లర్రీ పైప్‌లైన్ పనులను శరవేగంగా పూర్తి చేయించారని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయిన దుస్థితిని పారద్రోలి, నేడు ఏపీకి ప్రపంచ దిగ్గజ సంస్థల ను రప్పించగలిగామన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా మొదటి దశలోనే దాదాపు లక్ష మందికి ఉపా ధి లభిస్తుందని, పలు ఎంఎస్ఎంఈల ద్వారా స్థానిక యువతకు అపార అవకాశాలు వస్తాయన్నా రు. 2030 నాటికి దేశంలో 300 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి ఇది ఊతమిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో 'వికసిత్ ఆంధ్రప్రదేశ్' ద్వారా 'వికసిత్ భారత్' కలను సాకారం చేస్తామన్నారు. స్థానికంగా ఈ ప్రాజెక్టు పనులను సమన్వయం చేస్తూ ముందుండి నడిపించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను, అలాగే ఏపీపై నమ్మకంతో ముందుకొచ్చిన దిగ్గజ పారిశ్రామికవేత్తలు లక్ష్మీ నివాస్ మిట్టల్, ఆదిత్య మిట్టల్‌లకు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే ప్రతి టన్ను స్టీల్ దేశ, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



హెచ్‌డీ కుమారస్వామి అన్నారు. ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన సభలో.. 'వేదికపై ఉన్న పెద్దలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు' అంటూ ఆయన తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఏపీలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు దేశఆర్థిక అభివృద్ధికి సమీకృత ఉక్కు పరిశ్రమ ఉపకరిస్తుందన్నారు. గడువులోగా పూర్తిచేసి, వీలైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. 'కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆత్మనిర్భర్ భారత్, మౌలిక సదుపాయాల విస్తరణ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు.. పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. చేసేందుకు వీలుగా దేశీయంగా ఉక్కు సామర్థ్యాన్ని పెంచడం, విలువ ఆధారిత ఉక్కు ఉత్పత్తిని ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంపై దృష్టి సారిస్తున్నాం. ఉక్కు ఉత్పత్తిదారుల కోసం మౌలిక సదుపాయాల అనుసంధానం, ముడిసరుకు భద్రత, సులభతర వాణిజ్యానికి ప్రాధాన్యమిస్తున్నాం' అని చెప్పారు. విశాఖ ఉక్కు పునరుద్ధరణకు ప్రాధాన్యం 'విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిలబెట్టడం మాకు అత్యంత ప్రాధాన్య అంశం. ఇందుకు కేంద్రం రూ. 11,440 కోట్ల ఆర్థిక సహకారాన్ని అందించింది. తద్వారా కార్యకలాపాలు వేగవంతం కావడంతోపాటు నిరంతరాయంగా ఉత్పత్తి జరుగుతోంది. ఉత్పత్తి సామర్థ్యంపెంపు, ఉద్యోగులు, భాగస్వాముల్లో విశ్వాసం పెంపొందించేందుకు చేపట్టిన చర్యలు




సానుకూల ఫలితాలను ఇస్తున్నాయి' అని చెప్పారు. చంద్రబాబు-పవన్ కల్యాణ్.. దృఢమైన నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతోంది.

### రాష్ట్రానికి పరిశ్రమలు : పవన్ కల్యాణ్

కూటమి రాకతో పరిశ్రమల ఏర్పాటు సాకారమైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా' స్టీల్‌ప్లాంటుకు శంకుస్థాపన సందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే భయపడి పోయేవారని, అనేకమంది వెనక్కి వెళ్లిపోయారని గుర్తుచేశారు. ఇప్పుడు దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వస్తున్నాయంటే దీనికి కూటమి ప్రభుత్వమే కారణమన్నారు. రాష్ట్రాన్ని సమర్థంగా నడిపిస్తున్న చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2014-19 మధ్య అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటు కావడంతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోయాయని, భూముల కు ధరలు పెరిగాయని చెప్పారు. ఇప్పుడు నక్కపల్లి స్టీల్‌ప్లాంట్‌తో ఈ ప్రాంతదిశ, దశ మారిపోతా యన్నారు. 18 నెలల్లోనే సాకారమైన ఏఎం/ఎన్ ఎస్ (ఇండియా) స్టీల్ ప్లాంటు.. స్పీడ్ ఆఫ్ దూ యింగ్ బిజినెస్‌కు నిదర్శనమని పవన్ అన్నారు. రాష్ట్రంలో గత 21 నెలల్లో కొత్త పారిశ్రామిక విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అందుకే గూగుల్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకోసం విశాఖకు వచ్చిందన్నారు. అత్యంత తక్కువ కాలుష్యం ఉండేలా పర్యావరణహితమైన అత్యాధునిక టెక్నాలజీతో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్న ఏఎం/ఎన్ఎస్ ఇండియా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, టి.జి. భరత్, కె.అచ్చెన్నాయుడు, జి.సంధ్యారాణి, పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎక్స్పీరియన్స్ జోన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో ప్రగతి వంటి అంశాలపై ప్రదర్శించిన వీడియోలను తిలకించారు..



# భాజపాలో చేరిన ముత్యాల వెంకటేశ్వరరావు



అనకాపల్లి జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) విశాఖ బీజేపీ పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ వెంకటేశ్వ-రరావుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ తో పాటు సుమారు 500 మంది పైగా అనుచరులు, స్థానిక సర్పంచులు పార్టీలో చేరారు. పార్టీ విధానాలు, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆకర్షితులై ప్రజల సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో బీజేపీలో చేరినట్లు ఎం.వి.ఆర్ తెలిపారు. ఈ సందర్భంగా పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అనకాపల్లి ప్రాంతంలో పార్టీని అన్ని స్థాయిల్లో బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. అనకాపల్లి జిల్లాలో ఎంవిఆర్ పేరు వినిపిస్తుంది. కనిపిస్తుం దన్నారు. అలాగే రాజకీయచర్చ కూడా జరుగుతుందన్నారు. సేవా కార్యక్ర మాలు చేసే ఎంవిఆర్ రాజకీయాల్లోకి రావాలనే ఆకాంక్ష మంచిదన్నారు. బీజేపీ కేవలం రాజకీయ పార్టీ మాత్ర మేకాదని, సంస్కృతికోసం పాటుపడు తుందన్నారు. అనకాపల్లి జిల్లాలో ఎం పీగా సీఎం రమేష్ గెలిచారని, అలాగే ఇప్పుడు ఎంవిఆర్ చేరికతో బీజేపీ మరింత బలోపేతం కానుందన్నారు. ఈ సందర్భంగా మాధవ్ ఎంవిఆర్‌ను అభినందించారు. కులమతాలకు అతీ తంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ, రానున్న రోజుల్లో బీజేపీని అధికారం లోకి తీసుకురావడమే లక్ష్యమని పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ మాట్లాడుతూ తనకు మొదటి నుంచి బీజేపీ అంటే అభిమానమన్నారు. అనకాపల్లి అధ్యక్షులు పరమేశ్వరరావు సూచన మేరకు తాను బీజేపీలో చేరినట్లు తెలిపారు. పెందుర్తి ప్రాంతానికి చెందిన బీజేపీ నేత, మాజీ కార్పొరేటర్ ముమ్మన దేవుడు, బీజేపీ సీనియర్ నాయకులు ఎస్వీఎస్ ప్రకాష్‌రెడ్డి, దామోదర్ యాదవ్‌తో పాటు ముదుర్తి సర్పంచ్ కడిమి వెంకట్, బంగారం మెట్ట నానాజీ, గంటా సూరి బాబు, నర్సీపట్నం జానకి, గాలి శ్రీను, గైపూరు రాజు, పోలవరపు లోకేష్ అధిక సంఖ్యలో ఎంవిఆర్ అభిమానులు పాల్గొన్నారు. తొలుత బీజేపీ కార్యాలయానికి ఎంవీఆర్ భారీ ర్యాలీగా తరలివచ్చారు. అలాగే పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావూరి సాంబశివరావుకు ఘన నివాళి

భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, కేంద్ర మాజీ మంత్రి, భాజపా నాయకులు కావూరి సాంబశివరావు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుతో కలసి హైదరాబాద్‌లోని సాంబశివరావు నివాసానికి వెళ్లి ఆయ



నకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యు లను పరామర్శించి వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని దేవు ణ్ణి ప్రార్థించారు. అనంతరం మీడియాతో పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ కావూరి సాంబశివరావు సుదీర్ఘ రాజకీయ జీవి తంలో ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని అన్నారు. ఆయన మరణం రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఏలూరు, మచిలీపట్నం నియోజకవర్గాల నుంచి ఐదు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికై ఆ ప్రాంతాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని మాధవ్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన నిబద్ధత ఎప్పటికీ గుర్తుండి పోతుందని అన్నారు.

# సమాజాభ్యుదయానికి గ్రామీణుల స్ఫూర్తి



ప్రియమైన దేశవాసులారా! నమస్కారం. 'మన్ కీ బాత్' (మనసులో మాట) 132వ భాగానికి మీకం దరికీ స్వాగతం. ఈ మార్చి నెలలో ప్రపంచవ్యాప్తం గా అనేక గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కోవిడ్ కష్టకాలం తర్వాత ప్రపంచం ప్రగతి పథం లో పయనిస్తుందని మనమంతా ఆశించాం. కాక పోతే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో అనుకోని విధంగా యుద్ధాలు, సంఘర్షణలు చోటుచేసుకుం టున్నాయి. మన పొరుగు ప్రాంతంలోనే గత నెల రోజులుగా భయానక యుద్ధ వాతావరణం కొన సాగుతోంది. మన దేశానికి చెందిన లక్షలాది మం ది కుటుంబ సభ్యులు ఆయా దేశాలలో నివసిస్తు న్నారు. ముఖ్యంగా గల్ఫ్‌దేశాలలో ఉంటున్న కోటికి పైగా భారతీయులకువారు అందిస్తున్న సహాయా నికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. యుద్ధం జరుగుతున్న ప్రాంతం మన ఇంధన అవసరాలకు అత్యంత కీలకమైన కేంద్రం. దీని కారణంగా ప్రపంచవ్యా ప్తంగా పెట్రోలు, డీజిల్ వంటి వాటికి తీవ్ర కొరత ఏర్పడుతోంది. అయినా సరే, గత పదేళ్లలో మన దేశం సాధించిన స్వయం సమృద్ధి వల్ల భారతదేశం ఈ క్లిష్ట పరిస్థితులను చాలాధైర్యంగా ఎదుర్కొం టోంది. ఈ సవాలును మనమంతా ఐకమత్యంతో ఎదుర్కోవాలని కోరుతున్నాను. దయచేసి దీన్ని ఎవరూ రాజకీయం చేయకండి. ఇది 140 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలకు సంబంధిం చిన ముఖ్యమైన అంశం. పుకార్లను ఎవరూ నమ్మ వద్దు. ప్రభుత్వం అధికారికంగా అందజేస్తున్న సమాచారాన్ని మాత్రమే విశ్వసించి ముందుకు సాగండి. గతంలో ఎదురైన కష్టకాలాన్ని ఏ విధంగా సమిష్టిగా ఎదుర్కొన్నామో, ఇప్పుడు కూడా అదే విధంగా ఈ కఠిన పరిస్థితులను అధిగమిస్తా మ నే పూర్తి విశ్వాసం నాకు ఉంది.

భారతదేశ అసలైన శక్తి ఇక్కడి ప్రజల్లోనే నిక్షిప్త మై ఉంది. ప్రజల భాగస్వామ్యాన్ని తెలియజేసే 'జ్ఞాన భారతం' సర్వే గురించి మీతో పంచుకోవా లనుకుంటున్నాను. మన దేశ గొప్ప సంస్కృతిని, లిఖిత ప్రతులను కాపాడుకోవడమే దీని ప్రధాన లక్ష్యం. మీ వద్ద ఏవైనా పాత రాతప్రతులు ఉం టే వాటి ఫోటోలను 'జ్ఞాన భారతం' యాప్‌లో తప్పకుండా అప్‌లోడ్ చేయండి. అరుణాచల్ ప్ర దేశ్‌కు చెందిన చావో నంతిసింఘ్ లోకాంగ్ గారు తాయ్ లిపిలోని అరుదైన ప్రతులను పంచుకోగా, అమృత్‌సర్‌కు చెందిన అమిత్ సింగ్ రాణా గురు ముఖి లిపిలోని ప్రతులను అందించారు.

రాజస్థాన్ లోని అభయ్ జైన్ గ్రంథాలయం రాగి రేకులపై చెక్కిన అత్యంత పురాతన రాత ప్రతుల ను, లడఖ్‌లోని హెమీస్ మఠం టిబెటన్ భాషలో ని ప్రతులను అందజేశారు. జూన్ మధ్య వరకు కొనసాగే ఈ సర్వేలో ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొనాలి.

యువత భాగస్వామ్యంతోనే దేశ నిర్మాణం సాధ్య మవుతుంది. విధాన రూపకల్పనలో యువతను భాగస్వాములను చేసేందుకు 'మై యంగ్ భారత్' సంస్థ 'బడ్జెట్ క్వెస్ట్' కార్యక్రమాన్ని నిర్వహించిం ది. ఇందులో 12 లక్షల మంది పాల్గొనగా, ఆ తర్వాత నిర్వహించిన వ్యాసరచనపోటీలో సూర్యా పేటకు చెందిన కోట్ల రఘువీర్ రెడ్డి, యూపీకి చెందిన సౌరభ్ బైసవార్, బీహార్‌కు చెందిన సుమిత్ కుమార్ రైతుల సంక్షేమంపై అద్భుతం గా రాశారు. పంజాబ్‌కు చెందిన ఆంచల్, ఒడి శాకు చెందిన ఓం ప్రకాశ్ రథ్ మహిళల సార థ్యంలో అభివృద్ధి గురించి విశ్లేషించారు. హర్యా నాకు చెందిన ప్రథమ్ బరార్ పర్యావరణంపై, ఢిల్లీకి చెందిన శంఖ్ గుప్తా గ్రామీణ క్రీడలపై తమ అమూల్యమైన అభిప్రాయాలు పంచు కున్నారు.

టీ20 వరల్డ్ కప్‌లో భారత క్రికెట్ జట్టు సాధిం చిన చారిత్రాత్మక విజయంతో దేశమంతా సంతో షంలో మునిగిపోయింది. ఏడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జమ్మూ కాశ్మీర్ జట్టు రంజీ ట్రో ఫీ సాధించడం మరొక అద్భుతం. కెప్టెన్ పారస్ డోగ్రాతో పాటు 60 వికెట్లు తీసిన బౌలర్ ఆకిబ్ నబీ ప్రదర్శన ఎంతో స్ఫూర్తిదాయకం.

గుల్మార్గ్‌లో జరిగిన ఖేలో ఇండియా క్రీడలతో జమ్మూ కాశ్మీర్ క్రీడలకు కేంద్రంగా మారుతోం ది. ఇతర క్రీడల్లోనూ మనవారు అద్భుతంగా రాణిస్తున్నారు. న్యూయార్క్ సిటీ హాఫ్ మారథా న్‌లో మూడో స్థానంలో నిలిచి గుల్వీర్ సింగ్ చరిత్ర సృష్టించారు. కేవలం 17 ఏళ్ల వయసులో నే అనాహత్ సింగ్ స్క్వాష్‌లో అంతర్జాతీయ టైటి ల్ సాధించారు. మహిళా దినోత్సవం నాడు జరిగిన అస్మిత అథ్లెటిక్స్ లీగ్‌లో ఏకంగా 2 లక్షల మంది బాలికలు పాల్గొనడం గొప్ప పరిణామం.

మనమంతా ఫిట్‌నెస్‌పై కూడా పూర్తి శ్రద్ధ

పెట్టాలి. అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సమయం దగ్గరపడుతోంది. ఆఫ్రికాలోని జిబూతిలో అల్మిస్ గారు యోగాను విశేషంగా ప్రచారం చేస్తున్నారు. మనం ఆరోగ్యంగా ఉండేందుకు చక్కెర వాడకంతో పాటు వంట నూనె వినియోగాన్ని 10 శాతం మేర తగ్గించుకోవాలి. విద్యారంగంలో బెంగళూరులోని 'ప్రయోగ్ ఇన్‌స్టిట్యూట్' వారు విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచేందుకు 'అన్వేషణ' కార్యక్రమాన్ని చేపట్టారు. అటు నాగాలాండ్‌లో పురాతన 'మోరుంగ్' విద్యావిధానం ద్వారా సంప్రదాయాలతో కలిపి ఆధునిక చదువులు నేర్పుతున్నారు. వాతావరణం వేడెక్కుతున్నందున జల సంరక్షణ తప్పనిసరి. 'జల్ సంచయ్ అభియాన్' కింద దేశవ్యాప్తంగా 50 లక్షల నీటి సంరక్షణ నిర్మాణాలు జరిగాయి. త్రిపురలోని వాంగమున్ గ్రామస్తులు రూఫ్‌టాప్ వర్షపు నీటి సంరక్షణ విధానంతో నీటి కష్టాలు తీర్చుకున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని కొరియా జిల్లా రైతులు, తెలంగాణలోని ముధిగుంట గ్రామస్తులు ఇళ్లల్లో, పొలాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకుని భూగర్భ జలాలను అద్భుతంగా పెంచుకున్నారు. సముద్ర తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో అండగా నిలుస్తున్నారు. వారికి వాతావరణ సమాచారాన్ని అందిస్తూ ప్రభుత్వం సాంకేతిక సహకారం అందిస్తోంది. మత్స్య రంగంలో మహిళలుకూడా సత్తా చాటుతున్నారు. ఒడిశాకు చెందిన సుజాత భూయాన్ హీరాకుడ్ జలాశయంలో చేపల పెంపకంతో లాభాలు గడిస్తున్నారు. లక్షద్వీప్‌కు చెందిన హావ్వా గుల్జార్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో కేవలం గంట వ్యవధిలోనే 2,51,000 కు పైగా మొక్కలు నాటి గిన్నిస్ రికార్డు సృష్టించారు. 'ఏక్ పెడ్ మా కే నామ్' కింద కూడా కోట్లాది చెట్లు నాటారు.
నాగాలాండ్‌లోని చిజామీ గ్రామ మహిళలు 150 రకాల సాంప్రదాయిక విత్తనాలను కమ్యూనిటీ సీడ్ బ్యాంకులో భద్రపరుస్తూ భవిష్యత్తు తరాలకు చక్కని మార్గనిర్దేశం చేస్తున్నారు.



నేడు దేశమంతటా 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన' ద్వారా సోలార్ విద్యుత్ విప్లవం కనిపిస్తోంది. గుజరాత్‌కు చెందిన పాయల్ ముంజ్‌పారా సోలార్ టెక్నీషియన్‌గా ఉపాధి పొందుతూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. మీరట్‌కు చెందిన అరుణ్ కుమార్ మిగిలిన విద్యుత్‌ను అమ్మి లాభాలు పొందుతున్నారు. జైపూర్‌కు చెందిన మురళీధర్ సోలార్ పంప్‌తో వ్యవసాయం చేస్తూ కరెంటు ఖర్చులు తగ్గించుకున్నారు. త్రిపురలోని మారుమూల ఆదివాసీ గ్రామాలకు కూడా సోలార్ మినీ గ్రిడ్ ద్వారా కరెంటు వెలుగులు చేరుకున్నాయి. 'మన్ కీ బాత్' కోసం మీరు పంపుతున్న సందేశాలు ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగుపరుస్తున్నాయి. మీ ప్రేరణాత్మక గాథలను నాతో ఇలాగే పంచుకుంటూ ఉండండి. రేడియో మనందరినీ ఒక్కటిగా కలుపుతుంది. వచ్చే నెల సరికొత్త ఆలోచనలతో మళ్లీ కలుద్దాం. అప్పటివరకు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండండి. చాలా చాలా ధన్యవాదాలు.



# పశ్చిమాసియా సంక్షోభంపై రాజ్యసభలో ప్రధాని ప్రసంగం



పశ్చిమాసియాలో ముదురుతున్న ఘర్షణల నేపథ్యంలో భారత ప్రభుత్వ వైఖరిని స్పష్టంచేస్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ రాజ్యసభలో సమగ్రంగా ప్రసంగించారు. గత మూడు వారాలుగా ఆ ప్రాంతంలో ఎడతెగకుండా కొనసాగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారి తీసిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు సైతం సవాలుగా మారాయని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈ యుద్ధ వాతావరణంవల్ల అంతర్జాతీయ వాణిజ్య సముద్ర మార్గాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఫలితంగా దేశానికి అత్యంత అవసరమైన పెట్రోల్, డీజిల్, గ్యాస్‌తోపాటు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు లాంటి నిత్యావసరాల సరఫరా వ్యవస్థపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు ప్రధాని వివరించారు.

## ప్రవాస భారతీయుల భద్రత - రక్షణ

గల్ఫ్ దేశాలతో మనకున్న సంబంధాలను ప్రస్తావిస్తూ ఆయా దేశాల్లో దాదాపు కోటి మందికి పైగా భారతీయులు నివసిస్తున్నారని ప్రధాని తెలిపారు. అక్కడవారు కష్టపడి పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో వారికి భద్రత కల్పించడం ప్రభుత్వం ముందున్న అతిపెద్ద బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయిన పలు విదేశీ వాణిజ్య నౌకల్లో అత్యధిక సంఖ్యలో భారతీయ నావికులు, సిబ్బంది చిక్కుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలాంటి అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో భారత పార్లమెంటు ఎగువ సభ నుంచి శాంతి చర్చల ఆవశ్యకతపై ఏకగ్రీవ తీర్మానంతో ఉమ్మడి స్వరాన్ని వినిపించడం ఎంతో అవసరమని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

## ప్రభుత్వం చేపట్టిన రక్షణ చర్యలు:

యుద్ధం మొదలైన నాటి నుంచి రికార్డు స్థాయిలో 3,75,000 మందికి పైగా భారతీయులను అత్యంత సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చారు. కేవలం ఇరాన్ దేశం నుంచే 1,000 మందికి పైగా పౌరులను రక్షించాం వీరిలో 700 మందికి పైగా వైద్య విద్యార్థులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తున్నాం.

## దౌత్యపరమైన చొరవ - శాంతి స్థాపన యత్నాలు

సంక్షోభం తలెత్తిన మొదటి క్షణం నుంచే భారతదేశం దౌత్యపరంగా అత్యంత చురుగ్గా వ్యవహరిస్తోందని ప్రధానమంత్రి రాజ్యసభకు తెలియజేశారు. వ్యక్తిగతంగా పశ్చిమాసియా దేశాల అధినేతలతో తాను రెండు సార్లు టెలిఫోన్ ద్వారా సంభాషించినట్లు తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా సహా అన్ని గల్ఫ్ దేశాలతో భారత విదేశాంగ శాఖ నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని వివరించారు. శాంతియుత చర్చల ద్వారా ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించడం, మూసుకుపోయిన హర్మూజ్ జలసంధిని తిరిగి వాణిజ్యానికి తెరవడం ఈ సంప్రదింపుల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. వాణిజ్య నౌకలపై దాడులు చేయడం, పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ఆమోదయోగ్యం కాదని భారత్ స్పష్టం చేసింది. మానవ జీవితాలకు ముప్పు వాటిల్లే ఏ చర్యలైనా మానవాళికి విరుద్ధమని, వెంటనే శాంతియుత పరిష్కారం కనుగొనాలని ప్రధాని కోరారు.

## ఇంధన భద్రత - ప్రత్యామ్నాయ మార్గాలు

ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర వాణిజ్య మార్గమైన హర్మూజ్ జలసంధి వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రధాని విశ్లేషించారు. ముడి చమురు, సహజ వాయువు, ఎరువుల రవాణా అత్యధికంగా ఈ మార్గం గుండానే జరుగుతుంది. యుద్ధం కారణంగా నౌకల రాకపోకలు క్లిష్టంగా మారినా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా దేశానికి చమురు, గ్యాస్ దిగుమతులు నిరంతరాయంగా చేరేలా దౌత్యపరమైన అన్వేషణ సాగుతోందని చెప్పారు. ఈ ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని, గత కొద్ది రోజులుగా వివిధ దేశాల నుంచి ముడిచమురు, ఎల్పీజీ నౌకలు సురక్షితంగా భారత తీరాలకు చేరుకుంటున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

స్వయం సమృద్ధి లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు

సంక్షోభ సమయాలను ఎదుర్కొనేందుకు దేశంలో ముడి చమురు నిల్వలను భారీగా పెంచినట్లు ప్రధాని సభకు భరోసా ఇచ్చారు. చమురు సంస్థల వద్ద సరిపడినంత పెట్రోలు, డీజిల్ నిల్వలు భద్రంగా ఉన్నాయన్నారు. ప్రతి కీలక రంగంలో స్వావలంబన సాధించడమే మన లక్ష్యమని ప్రధాని దిశానిర్దేశం చేశారు.

## స్వావలంబన దిశగా సాధించిన ప్రగతి:

ఇంధన దిగుమతుల కోసం గతంలో కేవలం 27 దేశాలపై ఆధారపడగా, ఇప్పుడు ఆ సంఖ్యను 41 దేశాలకు విస్తరించాం.

గత పదకొండేళ్ల వ్యవధిలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను అభివృద్ధి చేశారు. త్వరలోనే ఈ సామర్థ్యాన్ని 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచనున్నారు.

దేశంలో నౌకల తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి రూ. 70,000 కోట్లతో భారీ మిషన్‌ను ప్రారంభించాం.

గృహావసరాలకు ఎల్పీజీ కనెక్షన్లతో పాటు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) సరఫరాను విస్తృతం చేస్తున్నారు.

## ఆర్థిక వ్యవస్థ రక్షణ - రైతులకు భరోసా

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలను ఈ యుద్ధం అతలాకుతలం చేస్తున్నప్పటికీ, ఆ దుష్ప్రభావం మన దేశంపై పడకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని శ్రీ మోదీ తెలిపారు. దిగుమతులు, ఎగుమతుల సవాళ్లను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక అంతర మంత్రిత్వ బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. సరఫరా వ్యవస్థలు దెబ్బతినకుండా ఉండేందుకు ఏడు కొత్త అధికార బృందాలను రంగంలోకి దించినట్లు వివరించారు. దేశ వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు రాబోయే విత్తన కాలంలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఏ సంక్షోభ భారం రైతులపై పడకుండా చూసేందుకు ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉందన్నారు.



## సహకార సమాఖ్య స్ఫూర్తి - రాష్ట్రాల పాత్ర

రాబోయే కాలం దేశానికి ఒక పెద్ద పరీక్ష లాంటిదని, ఈ విపత్కర పరిస్థితిని జయించాలంటే రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అత్యంత కీలకమని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. సంక్షోభ ప్రభావం పేదలు, వలస కూలీలపై ఎక్కువగా పడే ప్రమాదం ఉన్నందున పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం కింద ఆహార ధాన్యాలు ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా రాష్ట్రాలు బాధ్యత తీసుకోవాలని కోరారు. నిత్యావసర వస్తువులను కృత్రిమంగా దాచిపెట్టి బ్లాక్ మార్కెట్లకు తరలించే వారిపై ఉక్కుపాదం మోపాలని హెచ్చరించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పార్టీల కతీతంగా ఒకేజట్టుగా పనిచేసి విజయం సాధించిన తీరును ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే సహకార సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తూ బలమైన దేశ ఆర్థికవృద్ధి ప్రస్థానానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని పిలుపునిచ్చారు.



## దేశ ప్రజలకు అభయం

అంతర్జాతీయంగా పరిస్థితులు క్షణక్షణానికీ మారుతున్నాయని, ఎలాంటి సవాలునైనా ధైర్యంగా ఎదుర్కోవడానికి దేశ ప్రజలంతా సంసిద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి కోరారు. ప్రతి సవాలునూ మనం ఓపికతో, ప్రశాంత చిత్తంతో జయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని, ఏ నిర్ణయమైనా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. "దేశ ప్రజల సంక్షేమమే మాకు అత్యున్నతమైన ప్రాధాన్యం. ఇదే మన అస్తిత్వం, ఇదే మన బలం" అని ప్రకటిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

# నక్సలిజం నుంచి విముక్తి దిశగా భారత్



లోక్‌సభలో హోంమంత్రి అమిత్ షా ప్రసంగం



**వామరాజు సత్యమూర్తి**

భారతదేశాన్ని వామపక్ష తీవ్రవాదం బారి నుండి విముక్తి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషిపై లోక్‌సభలో రూల్ 193 కింద జరిగిన చర్చకు కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా సవివరంగా సమాధానమిచ్చారు. ఈ చర్చలో ఆయన ప్రసంగిస్తూ, గడచిన పదేళ్లలో దేశ భద్రత, అభివృద్ధి, నక్సలిజాన్ని పారద్రోలడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న దృఢమైన చర్యలను, సాధించిన విజయాలను దేశ ప్రజల ముందు ఉంచారు.

నక్సలిజం: అభివృద్ధికి ఆటంకం – రెడ్ టెర్రర్ నీడ

వామపక్ష తీవ్రవాదులు, వారి మద్దతుదారులు అమాయక గిరిజనుల హక్కులకోసం, వారికి న్యాయం చేయడానికి పోరాడుతున్నామనే ఒక "తప్పుడు కథనాన్ని" ఉద్దేశపూర్వకంగా ప్రజల ముందు ఉంచారని అమిత్ షా విమర్శించారు. ఒకప్పుడు నక్సలిజానికి కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతం నుండి ఇప్పుడు నక్సలిజం దాదాపుగా తుడిచిపెట్టుకుపోయిందని, అక్కడ ప్రతి గ్రామంలో పాఠశాలలు నిర్మించడానికి, రేషన్ దుకాణాలు తెరవడానికి పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభమైందని ఆయన తెలిపారు. 1970 నుండి ఇప్పటి వరకు ఈ అభివృద్ధి ఎందుకు జరగలేదని నక్సలిజాన్ని సమర్థించేవారు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 2014లో శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, దేశవ్యాప్తంగా ప్రతి పేదవాడికిఇల్లు, గ్యాస్ కనెక్షన్, తాగు నీరు, రూ.5 లక్షల వరకు ఆరోగ్యబీమా, 5 కిలో ల ఉచిత ఆహార ధాన్యాలు లభించాయని గుర్తు చేశారు. అయితే, రెడ్‌టెర్రర్ (ఎర్ర ఉగ్రవాదం) భయం కారణంగా బస్తర్ ప్రజలు ఈ అభివృద్ధికి నోచుకోలేదని, అభివృద్ధి లేకపోవడంవల్ల నక్సలిజం రాలేదని, నక్సలిజం కారణంగానే అక్కడ అభివృద్ధి కుంటుపడిందని ఆయన స్పష్టంచేశారు. నేడు ఆ రెడ్‌టెర్రర్ చీకటి నీడలు తొలగిపోయి బస్తర్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు.



**సైద్ధాంతిక మూలాలు - చారిత్రక వాస్తవాలు**

అభివృద్ధి లేకపోవడం వల్లే నక్సలిజం పుట్టిందన్న వాదనను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. నక్సలిజం వెనుక ఉన్నది పేదరికం కాదు, కేవలం ఒక విధ్వంసకర వామపక్ష భావజాలం అని ఆయన కుండబద్దలు కొట్టారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, జార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, కేరళ, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, ఉత్తరప్రదేశ్ లోని 3 జిల్లాలతో సహా 12 రాష్ట్రాలలో ఒకపూర్తి 'రెడ్ కారిడార్' ఏర్పడిందని వివరించారు. దీని వల్ల ఏళ్ల తరబడి 12 కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోయారని, 20,000 మంది యువకులు ప్రాణాలు కోల్పోయారని, దీనికి బాధ్యులు ఎవరని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. 1969లో రాష్ట్రపతి ఎన్నికల్లో గెలవడానికి అప్పటి అధికార పార్టీ నాయకుడు వామపక్ష భావజాలాన్ని అంగీకరించడం వల్లే ఈ సమస్య ప్రారంభమైందని ఆరోపించారు. కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలకంటే దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద అంతర్గత భద్రతాసవాలు సాయుధ మావోయి స్టులే అని మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ బహిరంగంగా అంగీకరించిన విషయాన్ని అమిత్‌షా సభలో గుర్తు చేశారు.

నక్సల్బరీలో అక్షరాస్యత రేటు 32%, బస్తర్‌లో 23%, బీహార్‌లోని సహర్సాలో 33%, ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాలో 31% ఉందని, అలాగే తలసరి ఆదాయం నక్సల్బరీలో రూ.500, బస్తర్‌లో రూ.190, సహర్సాలో రూ.299, బల్లియాలో రూ. 374 గా ఉందని గణాంకాలను వివరించారు. ఈ నాలుగు ప్రాంతాల్లో తలసరి ఆదాయం దాదాపుగా సమానంగా ఉన్నప్పటికీ నక్సలిజం నక్సల్బరీ,

బస్తర్‌లలో మాత్రమే ఎందుకు వృద్ధిచెందిందో ఆయన విశ్లేషించారు. దానికి కారణం సహర్సా, బల్లియాల భౌగోళిక పరిస్థితులు వారికి అనుకూలంగా లేకపోవడమేనని, దాక్కోవడానికి దట్టమైన అడవులు, కొండలు లేకపోవడమేనని వివరించారు. దీన్ని బట్టి పేదరికం వల్ల నక్సలిజం పుట్టలేదని ఆయన స్పష్టం చేశారు.

### మావోయిస్టు భావజాలం - ప్రజాస్వామ్య వ్యతిరేకత

"తుపాకీ గొట్టం ద్వారానే అధికారం వస్తుంది" అనేది మావోయిస్టుల నినాదమని, వీరికి ప్రజాస్వామ్యంపై ఏమాత్రం నమ్మకంలేదని షా అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన షహీద్ భగత్ సింగ్, భగవాన్ బిర్సా ముండా వంటి స్వాతంత్ర్య సమరయోధులతో రాజ్యాంగాన్ని ధిక్కరించి అమాయకులను చంపే ఈ శక్తులను పోల్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. గిరిజనులు ఒకప్పుడు బిర్సా ముండా, రాణి దుర్గావతి వంటి వారిని ఆదర్శంగా తీసుకుంటే, 1970 వచ్చేసరికి వారి చేతికి ఆయుధాలు ఇచ్చి మావోను ఆదర్శంగా తీసుకునేలా చేశారని ఆయన మండిపడ్డారు.

1970లో ప్రారంభమైన ఈ ఉద్యమం, 1980లలో పీపుల్స్ వార్ గ్రూప్ గా, 2004 నాటికి సీపీఐ (మావోయిస్ట్)గా ఎలా రూపాంతరం చెందిందో ఆయన వివరించారు. అలాగే సోవియట్ రష్యా, చైనా దేశాల ప్రభావంతో సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) పార్టీలు ఎలా ఆవిర్భవించాయో ఆ 101 ఏళ్ల చరిత్రను (1925 నుండి 2026 వరకు) సభకు గుర్తుచేశారు. ఈ శక్తులు రాజ్యాంగం, న్యాయవ్యవస్థపై దాడిచేసి, దేశంలో ఒక శూన్యతను సృష్టించడానికి ప్రయత్నించాయని, 'ప్రజా కోర్టుల' పేరుతో న్యాయవాది, న్యాయమూర్తి లేకుండా వారే తీర్పులు చెబుతూ ప్రజలను ఉరితీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### 2014 తర్వాత మారిన ముఖచిత్రం: భద్రత - మౌలిక సదుపాయాలు

2014లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దు, రామ జన్మభూమి ఆలయ నిర్మాణం, జీఎస్టీ అమలు, సిఏఏ చట్టం, మహిళలకు 33% రిజర్వేషన్ వంటి అనేక దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించినట్లు అమిత్ షా తెలిపారు. అదేవిధంగా, నక్సల్ రహిత భారతదేశం కూడా మోదీ పాలనలోనే సాకారం అవుతుం దన్నారు. ఈ ఘనత కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కోబ్రా, సీఆర్పీఎఫ్ జవాన్లు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పోలీసులకు, స్థానిక గిరిజనులకే దక్కుతుంద న్నారు.

### నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు:

- రవాణా వ్యవస్థ : 17,589 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి ఆమోదం తెలుపగా, అందులో 12,000 కిలోమీటర్ల రోడ్లు పూర్తయ్యాయి.
- టెలికాం సదుపాయాలు: సుమారు రూ. 6,000 కోట్లతో 5,000 మొబైల్ టవర్లు ఏర్పాటు, భవిష్యత్తులో మరో 8,000 4+ టవర్ల నిర్మాణానికి ప్రణాళిక.
- ఆర్థిక వ్యవస్థ : గత 12 ఏళ్లలో 1,804 బ్యాంకు బ్రాంచీలు, 1,321 ఏటీఎంలు, 37,850 బ్యాంకింగ్ కరస్పాండెంట్లు, 6,025 పోస్టాఫీసుల ఏర్పాటు.
- విద్య - నైపుణ్యం: 259 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, 46 ఐటీఐలు, 49 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు రూ. 800 కోట్లు కేటాయింపు.

భద్రత: SRE (Security Related Expenditure) స్కీమ్ కింద రాష్ట్రాలకు రూ. 3,000 కోట్లు అందించారు.

కీలక ఆపరేషన్లు - మావోయిస్ట్ నాయకత్వ నిర్మూలన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరిగిందని, నిఘా సంస్థలైన ఎన్ఐఏ, ఈడీ లను సమర్థవంతంగా వినియోగించామని హోంమంత్రి తెలిపారు. ఆగస్టు 24, 2024న వేసుకున్న ప్రణాళిక ప్రకారం, నిన్నటితో అంటే మార్చి 31, 2026 నాటికి దేశం పూర్తిగా నక్సల్ రహితంగా మారిందని ఆయన చారిత్రాత్మకప్రకటన చేశారు.

- బీహార్‌లో 'ఆపరేషన్ ఆక్టోపస్', 'ఆపరేషన్ చక్రబంధ'
- జార్ఖండ్‌లో 'ఆపరేషన్ థండర్ స్ట్రోమ్', 'ఆపరేషన్ డబుల్ బుల్'
- ముంగేర్ జిల్లాలో 'ఆపరేషన్ భీంబర్గ్'
- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్' (45 డిగ్రీల ఎండలో 21 రోజుల పాటు జరిగిన ఈ పోరులో 30 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు).



2024, 2025, 2026 మార్చి నాటికి మొత్తం 706 మంది నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారని, 2,218 మంది అరెస్టయ్యారని, 4,839 మంది లొంగిపోయారని తెలిపారు. అత్యంత ప్రభావిత జిల్లాల సంఖ్య 35 నుండి శూన్యానికి చేరింది. సెంట్రల్ కమిటీ, పొలిట్‌బ్యూరోలోని 21 మంది అగ్ర నాయకులు పూర్తిగా నిర్వీర్యమయ్యారు. బసవరాజు, 27 మందిని చంపిన హిడ్మా, గజురెల్లా రవి, కడారి సత్యనారాయణ రెడ్డి, గణేష్ ఉయికే వంటి అగ్రశ్రేణి నాయకులు హతమయ్యారని లేదా లొంగిపోయారని వెల్లడించారు.

### పునరావాసం - ఉపాధి అవకాశాలు

లొంగిపోయిన వారి కోసం ఆకర్షణీయమైన పునరావాస విధానాన్ని తెచ్చినట్లు అమిత్ షా ప్రకటించారు.

- లొంగిపోయిన వెంటనే రూ. 50,000 ప్రోత్సాహకం, 36 నెలల పాటు నెలకు రూ. 10,000 భృతి.
- పీఎం ఆవాస్ యోజన కింద ఇల్లు, వృత్తి నైపుణ్య శిక్షణ.
- మహిళలకు రూ. 2 లక్షలు, పురుషులకు రూ. 5 లక్షల రుణ సదుపాయం.
- నక్సల్ రహితంగా మారిన ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 1 కోటి అభివృద్ధి నిధులు.

తరువాయి 49లో .......

# భారత్‌ను కాపాడిన మోదీ ప్రభుత్వ దీర్ఘకాలిక వ్యూహం




భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కఠినమైన ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయ సరఫరా గొలుసులో ఆటంకాలు పెరుగుతున్న నేటికాలంలో దేశ ఇంధన భద్రతను కాపాడుకుంటూనే దౌత్యపరమైన సమతుల్యతను పాటించడం ఏ ప్రభుత్వానికైనా ఒక పెద్ద సవాలు. కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా, ఆచరణాత్మకమైన మార్గంలో చాకచక్యంగా పయనిస్తోంది. గత కొన్నేళ్లుగా చమురు కొనుగోలు, విదేశీ విధానాల విషయంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు, ఒక ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, పరస్పర విరుద్ధ ప్రయోజనాలు కలిగిన అంతర్జాతీయ శక్తులతో ఎలా నిర్మాణాత్మక సంబంధాలను కొనసాగించవచ్చో నిరూపిస్తోంది.

భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద చమురు వినియోగదారుగా ఉంది. తన ముడి చమురు అవసరాలలో 80 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. దీనివల్ల అంతర్జాతీయ సరఫరాలో వచ్చే అస్థిరతకు, ధరల హెచ్చుతగ్గులకు భారత్ ప్రభావితమయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, తదనంతరం రష్యాపై యూరోపియన్ యూనియన్, అమెరికా విధించిన ఆంక్షలు ప్రపంచ ఇంధన విపణిలో అనూహ్య మార్పులకు దారితీశాయి. అదే సమయంలో మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు, చమురు ఉత్పత్తి దేశాల్లో అప్పుడప్పుడు తలెత్తే అస్థిరత ఈ సంక్లిష్టతను మరింత పెంచాయి. ఈ సవాళ్లు ఎదురైనప్పటికీ మోదీప్రభుత్వం వాస్తవిక దృక్పథం, వైవిధ్యీకరణ, దౌత్యనీతిపై ఆధారపడిన వ్యూహాన్ని అనుసరించింది. ఏదో ఒక భౌగోళిక రాజకీయ కూటమికి మాత్రమే పరిమితం కాకుండా, విశ్లేషకులు అభివర్ణించే 'బహుళ పక్ష అనుసంధాన' విధానాన్ని భారత్ అవలంబించింది. ఈ విధానం వల్ల భారత్ ఒకవైపు పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలతో బలమైన భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూనే మరోవైపు ఇతర ప్రధాన ఇంధన సరఫరాదారులతో చురుగ్గా వ్యవహరించగలుగుతోంది.

ఈ ఆచరణాత్మక వ్యూహానికి అత్యంత కీలకమైన ఉదాహరణ, ఉక్రెయిన్ వివాదం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి ముడి చమురు దిగుమతులను పెంచుకోవాలని భారత్ తీసుకున్న నిర్ణయం. పాశ్చాత్య దేశాలు రష్యన్ చమురుపై ఆంక్షలు, ధరల పరిమితులను విధించినప్పుడు చాలా మంది కొనుగోలుదారులు వెనకడుగు వేశారు. అయితే, భారత్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాయితీ ధరకు ముడి చమురును పొంది, దేశీయ మార్కెట్‌కు నిరంతర సరఫరా ఉండేలా చూసుకుంది. తద్వారా ప్రభుత్వం దేశీయంగా ఇంధన ధరలు భారీగా పెరగకుండా వినియోగదారులను రక్షించడమే కాకుండా, దేశ ఇంధన భద్రతను బలోపేతం చేసింది.

ప్రారంభంలో విమర్శకులు ఈచర్యను ప్రశ్నించినప్పటికీ, ప్రభుత్వం తన నిర్ణయాన్ని జాతీయ ప్రయోజనాల కోణంలోనే సమర్థించుకుంది. 140 కోట్ల మంది భారతీయులకు సరసమైన ధరకే ఇంధనాన్ని అందించడం తమ ప్రాథమిక బాధ్యతని అధికారులు స్పష్టంచేశారు. అంతేకాకుండా, ఈ కొనుగోళ్లు అంతర్జాతీయ నిబంధనలు, ధరలపరిమితి యంత్రాంగాలకు లోబడే జరిగాయని, తద్వారా ప్రపంచ నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు.

రష్యాతో సంబంధాలను కొనసాగిస్తూనే, భారత్ తన సంప్రదాయ సరఫరాదారులైన మధ్యప్రాచ్య దేశాలతో ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాక్ వంటి దేశాలు ఇప్పటికీ భారత్ చమురు దిగుమతి వ్యూహంలో కీలకస్తంభాలుగా ఉన్నాయి. ఉన్నతస్థాయి దౌత్య చర్చలు, దీర్ఘకాలిక సర

ఫరా ఒప్పందాల ద్వారా, మోదీ ప్రభుత్వం ఈ సంబంధాలు పరస్పర ప్రయోజనకరంగా ఉండేలా చూసింది. గల్ఫ్ దేశాలతో ప్రధాన మంత్రి మోదీ జరిపిన నిరంతర దౌత్యపరమైన చర్చలు ఆ ప్రాంతంలో భారత్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను పెంచాయి. ఇంధన సహకారం కేవలం ముడి చమురు కొనుగోళ్లకు మాత్రమే పరిమితం కాకుండా, రిఫైనింగ్, పెట్రోకెమికల్స్, వ్యూహాత్మక నిల్వ కేంద్రాలలో పెట్టుబడుల వరకు విస్తరించింది. ఈ చర్యలు కేవలం నిరంతర సరఫరాకు హామీ ఇవ్వడమే కాకుండా, ప్రపంచ ఇంధన విలువ గొలుసులో భారత్‌ను ఒక ముఖ్యమైన భాగస్వామిగా నిలబెట్టాయి.

ప్రభుత్వ వ్యూహంలో మరొక ప్రధాన అంశం వైవిధ్యీకరణ. గత దశాబ్ద కాలంలో భారత్ ఆఫ్రికా, అమెరికా ఖండాల్లోని దేశాల నుంచి కూడా చమురు దిగుమతులను ప్రారంభించి తన సరఫరా వనరులను విస్తరించింది. బ్రెజిల్, గయానా, అమెరికా వంటి దేశాలు ఇప్పుడు భారత్ ఇంధన అవసరాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ వైవిధ్యీకరణ వల్ల ఏదైనా ఒక ప్రాంతంపై అతిగా ఆధారపడటం తగ్గి, భౌగోళిక రాజకీయ అస్థిరతలు ఏర్పడినప్పుడు తట్టుకునే శక్తి లభించింది. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను విస్తరించడంలో కూడా భారత్ భారీగా పెట్టుబడులుపెట్టింది. ఈ భూగర్భ నిల్వ కేంద్రాలు అకస్మాత్తుగా సరఫ రాలో ఆటంకాలు కలిగినప్పుడు లేదా ధరలు పెరిగినప్పుడు రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఈ నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో, దేశీయ మార్కెట్‌లో స్థిరత్వాన్ని కాపాడటంలో ప్రభుత్వం తన సామర్థ్యాన్ని చాటుకుంది.

మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే భారత్ దౌత్య సమతుల్యత. ఇంధన రంగంలో రష్యాతో సంబంధాలను బలపరుచుకుంటూనే, భారత్ అమెరికా, యూరోపియన్ దేశాలతో తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత లోతుగా పెంచుకుంది. రక్షణ, సాంకేతికత,



వాణిజ్య రంగాలలో సహకారం నిరంతరం విస్తరిస్తూనే ఉంది. ఇది భారతదేశ ఇంధన నిర్ణయాలు ఇతర దౌత్య సంబంధాలను దెబ్బతీయలేదని నిరూపిస్తుంది. ఈ సమతుల్య దౌత్య సంబంధాలు భారత్ ఎప్పటినుంచో అనుసరించే 'వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి'ని ప్రతిబింబిస్తుంది. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల్లో చిక్కుకోకుండా, అన్ని ప్రధాన దేశాలతో నిర్మాణాత్మక సంబంధాలను కొనసాగించడంపై భారత్ దృష్టిసారించింది. ఈ విధానం భారత్ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూనే, విభిన్న కూటముల మధ్య వారధిగా వ్యవహరించడానికి సహాయపడుతోంది. చమురు దిగుమతులపై అధికంగా ఆధారపడకుండా ఉండేందుకు మోదీ ప్రభుత్వం చేపట్టిన దేశీయ విధానాలు కూడా ఈ వ్యూహానికి బలాన్నిస్తున్నాయి. పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ వాహనాలకు ప్రోత్సాహం, ఇథనాల్ మిశ్రమం కార్యక్రమాలు భారతదేశ ఇంధన ముఖచిత్రాన్ని క్రమంగా మారుస్తున్నాయి. రాబోయే దశాబ్దాల్లో గణనీయమైన స్థాయిలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే ప్రభుత్వ లక్ష్యం స్థిరమైన, వైవిధ్యమైన ఇంధన భవిష్యత్తుపట్ల దాని నిబద్ధతను చాటుతోంది. ఉదాహరణకు, భారత్ చేపట్టిన ఇథనాల్ మిశ్రమం కార్యక్రమం ఇప్పటికే గణనీయమైన పురోగతిని సాధించింది. పెట్రోల్‌లో ఇథనాల్ వాటాను పెంచడం ద్వారా దేశం ముడి చమురు వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, రైతులకు, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు అండగా నిలుస్తోంది. అదేవిధంగా, సౌర, పవన ఇంధన ప్రాజెక్టుల వేగవంతమైన విస్తరణ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తోంది.

ప్రభుత్వ ఇంధన దౌత్యంలో మరొక ముఖ్యమైన అంశం అభివృద్ధి చెందుతున్న సాంకేతిక తలలో భాగస్వామ్యం. హైడ్రోజన్ ఇంధనం, బ్యాటరీ స్టోరేజ్, హరిత ఇంధనాలు వంటి రంగాలలో ప్రపంచ దేశాలతో భారత్ సహకారం, తదుపరి తరం ఇంధన వ్యవస్థల్లో భారత్‌ను అగ్రగామిగా నిలబెడుతున్నాయి. ఈ బహుముఖ వ్యూహం ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రపంచ సంక్షోభాలు, మార్కెట్ అస్థిరతలు ఉన్నప్పటికీ, భారత్ స్థిరమైన ఇంధన సరఫరాను, ఇతర దేశాలతో పోలిస్తే సాపేక్షంగా నియంత్రిత ధరలను కొనసాగించగలిగింది. దశాబ్ద కాలంలో అత్యంత కఠినమైన అంతర్జాతీయ పరిస్థితులు ఉన్నప్పటికీ దేశం ఆర్థిక వృద్ధి పథంలో సాగుతోంది.

మోదీ ప్రభుత్వ విధానం దీర్ఘకాలిక దార్శనికత కలిగి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. స్వల్పకాలంలో తక్కువ ధరకే చమురును సేకరిస్తూనే, భవిష్యత్తు కోసం ప్రత్యామ్నాయ ఇంధన వనరులలో పెట్టుబడులు పెట్టడం ద్వారా భారత్ ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొంటూ, భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోడానికి సిద్ధమవుతోంది. భౌగోళిక రాజకీయ పోటీ, ఆంక్షలు, అస్థిర సరఫరా గొలుసుల యుగంలో, భారతదేశ ఇంధన, దౌత్య వ్యూహం ఆచరణాత్మక విధాన రూపకల్పనకు ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తోంది. జాగ్రత్తగా పాటించే సమతుల్యత, వైవిధ్యీకరణ, నిరంతర దౌత్య చర్చల ద్వారా బలమైన ప్రపంచ సంబంధాలను కొనసాగిస్తూనే జాతీయ ప్రయోజనాలను ఎలా కాపాడుకోవచ్చో మోదీ ప్రభుత్వం నిరూపించింది. ప్రపంచ ఇంధన సమీకరణాలు మారుతున్న వేళ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతదేశ విధానం, ఒక అభివృద్ధి చెందుతున్న భారీ ఆర్థిక వ్యవస్థ సంక్లిష్ట అంతర్జాతీయ పరిస్థితుల్లో తన ప్రజలకు స్థిరత్వం, వృద్ధి, ఇంధన భద్రతను ఎలా అందించవచ్చో నిరూపిస్తోంది.

# డిజిటల్ పరివర్తన ద్వారా ఆర్థిక సాధికారత




భారత్ చేపట్టిన డిజిటల్ పరివర్తన అత్యధిక జనాభాకు అనుసంధానతను, సాంకేతికత ఆధారిత పౌర సేవలను విస్తరించడంతో ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది. 2015లో ప్రారంభమైన డిజిటల్ ఇండియా కార్యక్రమం ప్రాతిపదికగా ప్రతి పౌరుడికి డిజిటల్ మౌలిక సదుపాయాలను ఒక ప్రాథమిక సౌకర్యంగా అందించడం, డిజిటల్ అంతరాన్ని తొలగించడం, కోరిన వెంటనే పాలన, సేవలను అందించడం, డిజిటల్ సదుపాయాల లభ్యత ద్వారా ప్రజలను సాధికారీకరించడంపై నరేంద్ర మోదీ ప్రభుత్వం దృష్టి సారించింది. పదేళ్ళ క్రితం దేశంలో డిజిటల్ అంతరం స్పష్టంగా కనిపించేది. హై-స్పీడ్ ఇంటర్నెట్ ఎక్కువగా పట్టణాలకే పరిమితమై ఉండేది, గ్రామీణ ప్రాంతాల్లో అనుసంధానత తక్కువగా ఉండేది. ఆన్‌లైన్ సేవల లభ్యత అనేది ప్రాంతం, ఆదాయం, డిజిటల్ అక్షరాస్యత (పరిజ్ఞానం)పై ఆధారపడి ఉండేది. గత దశాబ్దకాలంలో నిరంతర ప్రభుత్వ పెట్టుబడులు బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌లను విస్తరించాయి. ఆప్టికల్ ఫైబర్ మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఇది గ్రామాలు, మారుమూల ప్రాంతాలలో కనెక్టివిటీ నాణ్యతను, విస్తృతిని మెరుగుపరిచింది. నేడు ఈ అంతరం వేగంగా తగ్గుతోంది. తక్కువ ధరకే డేటా, డిజిటల్ సేవా కేంద్రాలు, పరస్పర అనుసంధానత కలిగిన పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌లు పౌరులకు సంక్షేమ పథకాలను పొందడానికి, డిజిటల్ చెల్లింపులు చేయడానికి, ఆన్‌లైన్ విద్యను అభ్యసించడానికి, పాలనలో భాగం కావడానికి వీలుకల్పిస్తున్నాయి. కేవలం అనుసంధానత కార్యక్రమం (కనెక్టివిటీ మిషన్)గా ప్రారంభమైన ఈప్రయాణం, ప్రతిసంవత్సరం మరింత మంది భారతీయులను డిజిటల్ ప్రధాన స్రవంతిలోకి తీసుకువస్తూ విస్తృత సాధికారత దిశగా ముందుకు సాగుతోంది.

## డిజిటల్ మౌలిక సదుపాయాల నిర్మాణం

భారత్ డిజిటల్ వెన్నెముక మూడు పరస్పర అనుసంధానత స్తంభాలపై ఆధారపడి ఉంది: సార్వత్రిక అనుసంధాన మౌలిక సదుపాయాలు, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు, కంప్యూటింగ్ సామర్థ్యం. ఈ సమగ్ర విధానంద్వారా కనెక్టివిటీ కేవలం ఇంటర్నెట్ సదుపాయంగా కాకుండా డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అర్థవంతమైన భాగస్వామ్యంగా మారుతోంది. సార్వత్రిక డిజిటల్ అనుసంధానత భారత డిజిటల్ విప్లవానికి పునాది. 2011లో ప్రారంభమైన 'భారత్‌నెట్' కింద భారీ ఆప్టికల్ ఫైబర్ విస్తరణ గ్రామీణ భారతాన్ని హై-స్పీడ్ ఇంటర్నెట్‌తో జోడిస్తోంది. 2026 ప్రారంభం నాటికి 2.15 లక్షలకు పైగా గ్రామ పంచాయతీలు అనుసంధానమయ్యాయి. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ విస్తరణ 2019లో 19.35 లక్షల కిలోమీటర్ల నుండి 2025 నాటికి 42.36 లక్షల కిలోమీటర్లకు పెరిగింది. దీనికి తోడు, భారత్ 5+ విస్తరణ ఇప్పుడు 99.9 శాతం జిల్లాలకు చేరింది. డిసెంబర్ 2025 నాటికి 5.18 లక్షలకు పైగా బేస్ ట్రాన్స్‌సీవర్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023, నేషనల్ బ్రాడ్‌బ్యాండ్ మిషన్ వంటి చర్యలు కనెక్టివిటీని ఒక విలాసం స్థాయి నుంచి అత్యావశ్యక హక్కుగా మార్చాయి. 2014లో ఒక గిగాబైట్‌కి రూ.269గా ఉన్న డేటా ధరలు, 2025-26 నాటికి సుమారు రూ.8-10 కి పడిపోయాయి. దీనివల్ల బ్రాడ్‌బ్యాండ్ ఖాతాదారుల సంఖ్య నవంబర్ 2025 నాటికి 100 కోట్లు దాటింది.

అనుసంధానత పెరిగిన తర్వాత, ఆ ఇంటర్నెట్ సదుపాయాన్ని పౌర-కేంద్రిత సేవలుగా మార్చడంలో డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఆధార్: ఫిబ్రవరి 2026 నాటికి 143 కోట్లకు పైగా డిజిటల్ ఐడీలను జారీ చేసింది, ఇది సంక్షేమ పథకాల కింద ప్రత్యక్ష నగదు బదిలీని సులభతరం చేసింది.

UPI: జనవరి 2026 నాటికి నెలకు రూ.28.33 లక్షల కోట్ల విలువైన లావాదేవీలను నిర్వహిస్తోంది.

డిజిలాకర్: ఫిబ్రవరి 2026 నాటికి 62 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులను కలిగి ఉంది. ఇది కాగితరహిత పత్రాల నిల్వను సాధ్యం చేసింది.

జాతీయ సూపర్‌కంప్యూటింగ్ మిషన్ కింద దేశవ్యాప్తంగా 44 పెటాఫ్లోప్స్ (కంప్యూటింగ్ సామర్థ్యాన్ని 'ఫ్లోప్స్'తో కొలుస్తారు) సామర్థ్యం కలిగిన 38 సూపర్‌కంప్యూటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది ఏఐ, వాతావరణ నమూనాలు, బయోటెక్నాలజీ రంగాలలో పరిశోధనలకు ఊతమిస్తోంది. ప్రభుత్వ క్లౌడ్ 'మేఘరాజ్' ద్వారా 2,170కి పైగా ప్రభుత్వ విభాగాలు తమ అప్లికేషన్‌లను హోస్ట్ చేస్తున్నాయి.

## సమ్మిళిత డిజిటల్ పర్యావరణ వ్యవస్థ

ఒక సమ్మిళిత డిజిటల్ వ్యవస్థను నిర్మించాలంటే

కేవలం మౌలికసదుపాయాలుంటే సరిపోదు. దీనికి స్థానిక సేవాకేంద్రాలు, విస్తృతమైన డిజిటల్ అక్షరాస్యత, సరసమైన ధరకే ఇంటర్నెట్, అధునాతన నైపుణ్య శిక్షణ, ఆవిష్కరణలు, వ్యవస్థాపకతకు తగిన అవకాశాలు అవసరం. అట్టడుగు స్థాయి వరకు సేవలను చేరవేయడంతో పాటు సామర్థ్య పెంపు, మార్కెట్ అనుసంధానాన్ని జోడించడం ద్వారా ఈ కార్యక్రమాలు దేశంలోని గ్రామాలు, పట్టణాల్లో డిజిటల్ సదుపాయాల లభ్యతను సామాజిక, ఆర్థిక సాధికారతగా మారుస్తున్నాయి.

### నైపుణ్యాలు, అవకాశాల కల్పన

ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ ద్వారా 2024 మార్చి నాటికి 6.39 కోట్ల మందికి శిక్షణ ఇచ్చారు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రామీణ డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాలలో ఒకటి. అలాగే నూతన విద్యావిధానం 2020 ద్వారా పాఠశాల స్థాయి నుంచే డిజిటల్ విద్యను పాఠ్యాంశాలలో అంతర్భాగం చేశారు.

### డిజిటల్ అభ్యసన వేదికలు

దీక్ష: పాఠశాల విద్య కోసం 19,698 కోర్సులను అందిస్తోంది.

స్వయం: ఉన్నత విద్య కోసం 18,500కి పైగా కోర్సులను అందిస్తోంది, దీని ద్వారా 53.7 లక్షల సర్టిఫికేషన్లు జారీ అయ్యాయి.

ఇన్‌స్పైర్-మనక్ : 6-10 తరగతుల విద్యార్థులలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. 2025-26లో వచ్చిన ఆలోచనలలో 52 శాతం బాలికల నుంచే రావడం విశేషం.

మకాన్ సర్వీస్ సెంటర్లు: అట్టడుగు స్థాయి వరకు డిజిటల్ సేవలు

6.5 లక్షలకు పైగా గ్రామ స్థాయి వ్యవస్థాపకులు నిర్వహిస్తున్న జూజలు ఇంటర్నెట్ పరికరాలు లేని గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందిస్తున్నాయి. ఇవి గ్రామస్థాయిలో డిజిటల్, భౌతిక ప్రపంచానికి మధ్య వారధిగా పనిచేస్తున్నాయి.

### గ్రామాల ఆర్థిక అనుసంధానం

ఇ-నామ్: జనవరి 2026 నాటికి 1.79 కోట్ల మంది రైతులు, 1,522 మండీలు (మార్కెట్లు) డిజిటల్‌గా అనుసంధానమయ్యాయి.

బీసీ సఖీలు: 1.49 లక్షల మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సేవలను అందిస్తున్నారు.

పీఎం-వాణి : ఫిబ్రవరి 2026 నాటికి దేశవ్యాప్తంగా 4,09,111 వై-ఫై హాట్‌స్పాట్‌లను ఏర్పాటుచేసి, చౌకగా ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పిస్తోంది.

భావి భారత్ కోసం డిజిటల్ నైపుణ్యాలు

కేవలం డిజిటల్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ప్రజలు అత్యాధునిక సాంకేతికతలలో నైపుణ్యం సాధించేటట్టు చూడటంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.

అటల్ ఇన్నోవేషన్ మిషన్ : 722 జిల్లాల్లో 10,000 కంటే ఎక్కువ అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసింది.

ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్: ఏఐ, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలలో 29 లక్షల మందికి పైగా అభ్యర్థులకు శిక్షణ ఇస్తోంది.

ఇండియా ఏఐ మిషన్: రూ.10,300 కోట్ల బడ్జెట్‌తో స్టార్టప్‌లకు, పరిశోధకులకు ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని తక్కువ ధరకు అందిస్తోంది.

స్టార్టప్ ఇండియా: గుర్తింపు పొందిన స్టార్టప్‌ల సంఖ్య 2016లో 400 నుండి 2025 నాటికి 2 లక్షలు దాటింది. వీటిలో 50 శాతం ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనే ఉండటం గమనార్హం.

పదేళ్ళ కాలంలో భారత్ డిజిటల్ పరివర్తన సాంకేతికత, పాలన, విద్యను ప్రజలకు చేరువ చేయడంలో ప్రధానపాత్ర వహించింది. సార్వత్రిక కనెక్టివిటీ, పటిష్టమైన డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలు, అత్యాధునిక కంప్యూటింగ్ సామర్థ్యాల కలయిక ద్వారా గ్రామీణ, పట్టణ, మారుమూల ప్రాంతాల ప్రజలు నేడు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో సమాన భాగస్వాములుగా మారుతున్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా భారత్ కేవలం డిజిటల్ అంతరాన్ని పూడ్చడమే కాకుండా ఎవరూ వెనుకబడిపోకుండా చూస్తూ సమ్మిళిత వృద్ధికి, స్థితిస్థాపక జ్ఞాన ఆర్థిక వ్యవస్థకు పునాది వేస్తోంది.



# ప్రపంచ ఆరోగ్య శక్తిగా ఎదిగిన భారత్

దీర్ఘకాలిక ప్రజారోగ్య సవాళ్లను అధిగమించడమే కాకుండా సరసమైన ధరలకు మందులు, అంతర్జాతీయ స్థాయి వైద్యసేవలను అందించడంలో భారత్ నేడు అగ్రగామిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం దూరదృష్టి, పటిష్టమైన సంస్థలు, 2047 నాటికి 'వికసిత భారత్'ను నిర్మించాలనే సంకల్పం ఈ మార్పునకు కారణం. అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలు, విస్తృతమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలు దేశాన్ని ఆరోగ్యవంతమైన, ఉత్పాదక సమాజంగా మారుస్తున్నాయి. భారత వైద్య విద్యా వ్యవస్థ ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో గణనీయంగా వృద్ధి చెందింది. పరిమాణం పరంగా ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఔషధరంగం మనది. కోవిడ్-19 సమయంలో వ్యాక్సిన్ల తయారీలో భారత్ చూపిన తెగువదీనికి నిదర్శనం. అలాగే, వైద్య పర్యాటకం కూడా పుంజుకుంది; చికిత్స కోసం భారత్‌ను సందర్శించే వారిసంఖ్య 2009లో 1.12 లక్షలు కాగా 2024 నాటికి 6 లక్షలు దాటింది. కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రభుత్వం ప్రకటించిన ఐదు సమీకృత మెడికల్ హబ్‌లు ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.

### అందరికీ ఆరోగ్యం: ఆయుష్మాన్ భారత్

సమాజంలోని సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన చికిత్స అందించడమే ఆయుష్మాన్ భారత్ లక్ష్యం. దీనిలోని నాలుగు ప్రధాన భాగాలు:

1. AB-PMJAY: ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకం.
2. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునీకీకరణ.
3. PM-ABHIM: దేశవ్యాప్త ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే కార్యక్రమం.
4. ABDM : డిజిటల్ ఆరోగ్య పర్యావరణ వ్యవస్థకు వెన్నెముక వంటిది.




ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (PM-JAY) అందరికీ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం సెప్టెంబర్ 23, 2018న 'ఆయుష్మాన్ భారత్ - ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన' పథకాన్ని ప్రారంభించింది. కోట్లాది నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్న ఈ పథకం, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆరోగ్య రక్షణ పథకంగా గుర్తింపు పొందింది. ఈ పథకం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ద్వితీయ, తృతీయ స్థాయి (ఖరీదైన) వైద్య సేవలు, ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఏడాదికి రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తారు. ఇది పేద ప్రజలను అధిక వైద్యఖర్చుల ఊబి నుంచి కాపాడుతుంది. జాబితాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో నగదు రహిత చికిత్సను ఈ పథకం అందిస్తుంది. భారత జనాభాలో అట్టడుగున ఉన్న 40 శాతం ప్రజల కోసం రూపొందించిన ఈ పథకంలో ఇప్పటివరకు 12 కోట్ల మంది నమోదుకాగా, 4.34 కోట్లకుపైగా ఆయుష్మాన్ కార్డులను జారీచేశారు. ఆరోగ్యబీమాపై ప్రభుత్వవ్యయాన్ని పెంచడం ద్వారా ఈ పథకం కుటుంబాల సొంత వైద్య ఖర్చులను గణనీయంగా తగ్గించింది. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో దీనివల్ల ప్రజలకు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా అయ్యింది. ప్రస్తుత 2026-27 బడ్జెట్ అంచనాలలో ఈ పథకంకోసం కేటాయింపులను రూ.9,500 కోట్లకు పెంచారు. ఇది గత 2025-26 సవరించిన అంచనాలకంటే రూ.500 కోట్లు(5.56 శాతం) ఎక్కువ. లబ్ధిదారుల సంఖ్యను పెంచడం, సేవల నాణ్యతను మెరుగుపరచడం, ఆస్పత్రుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం ఈ కేటాయింపుల ప్రధాన ఉద్దేశ్యం. AM-PMJAY ప్రధానంగా ద్వితీయ, తృతీయ స్థాయి వైద్య సేవలకు మద్దతు ఇస్తుండగా, ఆయుష్మాన్ భారత్ పథకంకింద ఉన్న ఇతర విభాగాలు నాణ్యమైన ప్రాథమిక వైద్యాన్ని, అందరికీ అందుబాటులో ఉండేలా పటిష్టమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు కృషి చేస్తున్నాయి.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (AAM)

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు చేరువగా ప్రాథమిక వైద్యాన్ని అందించడానికి 1,84,235 ఆరోగ్య మందిరాలు పని చేస్తున్నాయి. వీటిలో టెలి కన్సల్టేషన్ లు కూడా అందుబాటులో ఉన్నాయి. 2025 అక్టోబర్ 31 వరకు ఈ కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షల వివరాలు:

రక్తపోటు: 40.1 కోట్లు

మధుమేహం : 39.8 కోట్లు

నోటి క్యాన్సర్: 33.8 కోట్లు

రొమ్ము క్యాన్సర్: 15.8 కోట్లు

### మౌలిక సదుపాయాలు, డిజిటల్ కార్యక్రమాలు

PM-ABHIM ద్వారా 2021-26 కాలానికి రూ.32,928 కోట్లు కేటాయించి, జిల్లా స్థాయిలో అత్యవసర వైద్యసేవల (క్రిటికల్ కేర్) బ్లాక్ లు, ల్యాబొరేటరీలను నిర్మిస్తున్నారు.

డిజిటల్ విప్లవం: ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద 86.3 కోట్లకు పైగా 'ఆభా' (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) హెల్త్ ఐడీలు సృష్టించారు. ఇది రోగుల వైద్య రికార్డులను డిజిటల్‌గా భద్రపరుస్తుంది. మానసిక ఆరోగ్య సేవల కోసం 'టెలి మానస్' 20 భాషల్లో 24x7 కౌన్సెలింగ్ అందిస్తోంది.

### డ్రోన్ ద్వారా వైద్య సేవలు

పర్వత ప్రాంతాలు, మారుమూల గ్రామాల కోసం ×జవీ= ఐ-డ్రోన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. మణిపూర్, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో వ్యాక్సిన్ల పంపిణీకి, తెలంగాణలో టీబీ శాంపిల్స్ రవాణాకు, ఢిల్లీలో రక్తం సరఫరాకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు.

### జాతీయ ఆరోగ్య మిషన్

దశాబ్దాలుగా నడుస్తున్న ఈ కార్యక్రమం మాతా శిశు మరణాల తగ్గింపులో కీలక పాత్ర పోషించింది.

సార్వత్రిక టీకా కార్యక్రమం: ఏటా 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల మంది గర్భిణులకు 11 రకాల టీకాలను ఉచితంగా అందిస్తోంది.

### కీలక విజయాలు:

మాతృ మరణాల రేటు (MMR) 83 శాతం తగ్గింది.

ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు 75 శాతం తగ్గింది.

కోవిడ్ సమయంలో 220 కోట్లకు పైగా వ్యాక్సిన్ డోసుల పంపిణీ.

హ్పీవీ వ్యాక్సిన్: గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఫిబ్రవరి 28, 2026న 14 ఏళ్ల బాలికల కోసం 'గార్డాసిల్-4' టీకా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది.

ఆరోగ్యరంగంలో AI

ఫిబ్రవరి 2026లో 'సాహి' (స్ట్రాటజీ ఫర్ ఏఐ ఇన్ హెల్త్‌కేర్) విధానాన్ని భారత్ ఆవిష్కరించింది.

ఇ కెఏ డాక్: లక్షల మంది రోగుల రికార్డులను విశ్లేషిస్తోంది.

మధునేత్ర్ AI: మధుమేహం వల్ల వచ్చే కంటి సమస్యలను AI ద్వారా గుర్తిస్తుంది.

టీబీ నియంత్రణ: చికిత్సలో వైఫల్యాలను ముందుగానే పసిగట్టే AI టూల్స్ వినియోగంలో ఉన్నాయి.

### చవకైన మందులు: జనఔషధి కేంద్రాలు

ప్రధాన మంత్రి భారతీయ జనఔషధి పరియోజన కింద 17,990 కేంద్రాల్లో 2,000 పైగా మందులు 50-90 శాతం తక్కువ ధరకే లభిస్తున్నాయి. దీనివల్ల గతపదేళ్ళలో ప్రజలకు రూ.30,000 కోట్లు ఆదా అయ్యాయి. అలాగే అమృత్ ఫార్మసీల ద్వారా క్యాన్సర్, గుండె జబ్బుల మందులు సబ్సిడీ ధరపై లభిస్తున్నాయి.

### బయోఫార్మా 'శక్తి'

2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన ఈ కార్యక్రమంతో భారత్ బయో-మ్యానుఫ్యాక్చరింగ్ కేంద్రంగా మారనుంది. స్వదేశీ ఎమ్మారై స్కానర్లు, తక్కువ ధరకే డయాబెటిస్ మందులు, ప్రపంచంలోనే మొదటి డీఎన్ఏ ఆధారిత కోవిడ్ వ్యాక్సిన్ భారతీయ శాస్త్రవేత్తల ప్రతిభకు నిదర్శనం. వ్యాధులతో పోరాడే దశ నుంచి ప్రపంచ వైద్య పర్యాటక కేంద్రంగా భారత్ ఎదిగినతీరు అసాధారణం. 1.8 లక్షల ఆరోగ్య మందిరాలు, 86 కోట్ల డిజిటల్ హెల్త్ ఐడీలతో నిర్మించిన ఈపునాది 2047 నాటికి 'వికసిత భారత్' కల సాకారం కావడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

సార్వత్రిక ఆరోగ్య రక్షణ: ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా వందల కోట్ల మందికి ఉచిత/సబ్సిడీ వైద్యం అందుతోంది. 1.84 లక్షలకు పైగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 86.3 కోట్ల డిజిటల్ హెల్త్ ఐడీలతో వ్యవస్థ పటిష్టమైంది.

ప్రపంచ ఔషధశాల: ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే జనరిక్ మందులలో 20 శాతం, యూనిసెఫ్ (ఐక్యరాజ్య సమితి బాలల అత్యవసర నిధి) వ్యాక్సిన్లలో 55--60 శాతం భారత్ నుంచే వెళ్తున్నాయి. 2030 నాటికి మన బయో-ఆర్థిక వ్యవస్థ 300 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంటుంది.

సాంకేతికత - ఆవిష్కరణలు: ఏఐ రోగనిర్ధారణ, డ్రోన్ల ద్వారా మందుల సరఫరా, స్వదేశీ వ్యాక్సిన్‌లు మారుమూల ప్రాంతాలకు కూడా వైద్యాన్ని చేరువ చేస్తున్నాయి.

## నక్సలిజం నుంచి విముక్తి

-గిరిజన సంస్కృతి, క్రీడలను ప్రోత్సహించేందుకు లక్షలాది మంది పాల్గొనే 'బస్తర్ ఒలింపిక్స్', 'బస్తర్ పండుమ్' నిర్వహణ.

అర్బన్ నక్సల్స్ - మానవ హక్కుల ద్వంద్వ వైఖరి

మావోయిస్టులతో చర్చలు జరపాలని, వారి పట్ల సానుభూతి చూపాలని కోరే 'అర్బన్ నక్సల్స్' వైఖరిని అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. 5,000 మందికి పైగా అమరులైన భద్రతా బలగాల జవాన్లు, వారి భార్యలు, అనాథలైన పిల్లల గురించి ఈ మేధావులు ఎందుకు మాట్లాడరని ఆయన ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరిని ప్రభుత్వం అంగీకరించబోదని, ఆయుధాలు వదిలిన వారితోనే చర్చలు ఉంటాయని, బుల్లెట్లు పేల్చేవారికి బుల్లెట్లతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.

సల్వా జుడుం (2005) లాంటి ప్రజా ఉద్యమాన్ని అడ్డుకున్న సుప్రీంకోర్టు తీర్పును, ఆ తీర్పు ఇచ్చిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ప్రతిపక్షం ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంచుకోవడాన్ని ఆయన ఖండించారు. అలాగే, గత ప్రభుత్వాల హయాంలో నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్‌లో నక్సల్ సానుభూతిపరులకు (హర్ష్ మందర్ వంటి వారికి) చోటు కల్పించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతిపక్ష నాయకుడు కూడా నక్సల్ సానుభూతిపరులతో (లాడో సికోకా, గద్దర్ వంటి వారితో) వేదికలు పంచుకున్నారని విమర్శించారు.

1970 నుండి 2026 మార్చి వరకు జరిగిన ఈ హింసాకాండలో 20,000 మంది ప్రాణాలు కోల్పోవడానికి ప్రధాన ప్రతిపక్షపార్టీ వారి వామపక్ష భావజాలమే కారణమని ఆయన ఆరోపించారు. దేశ భద్రత, సమగ్రత, పౌరుల రక్షణే మోదీ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని, నక్సల్స్ రహిత భారతదేశమే తమ లక్ష్యమని ఉద్ఘాటిస్తూ, ఈ సమస్యపై దేశ ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన సమాధానం చెబుతారని అమి త్ షా తన ప్రసంగాన్ని ముగించారు.



మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సయ్యద్ భాషా ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన ఉప్పలపాటి శ్రీనివాసరాజు




ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఇన్‌ఛార్జి శ్రీ ఉప్పలపాటి శ్రీనివాసరాజు ఘనవిజయం సాధించారు. ఆయనకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, మోర్చాల అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని న్యాయవాద వృత్తికి గౌరవం తెచ్చేలా ఉప్పలపాటి శ్రీనివాస రాజు కృషి చేస్తారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. ఇదే సమయంలో బార్ అసోసియేషన్ల సంక్షేమానికి కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. న్యాయ సహాయంతో కేసుల భారం తగ్గించేందుకు ఆయన కీలక భూమిక పోషించనున్నట్లు చెప్పారు. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఉప్పలపాటి శ్రీనివాస రాజు గెలుపొందడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ,న్యాయవాదులు పార్టీ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

# అమృత్ భారత్‌కు ఘన స్వాగతం

కామాఖ్య - చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కేవలం ఒక రైలు మాత్రమే కాదని ఈశాన్య రాష్ట్రాలను దక్షిణ భారతానికి కలిపే ప్రగతి వారధి అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. సామాన్యులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన వేగవంతమైన ప్రయాణాన్ని అత్యంత తక్కువ ధరకే అందించాలన్న ఆశయంతో ఈ రైలు రూపొందించారన్నారు. తణుకు రైల్వేస్టేషన్‌లో శ్రీనివాసవర్మ, స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో కలిసి ఈ రైలుకు జెండా ఊపి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ రూ. 500లకు 1000 కి.మీ ప్రయాణించవచ్చునన్నారు. కామాఖ్య అమ్మవారిని దర్శించుకునే భక్తులకు, ఆక్వా ఉత్పత్తులను ఈశాన్య రాష్ట్రాలకు ఎగుమతి చేసే వర్తకులకు ఈ రైలు మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైలు మార్గాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు.





ఏపీలో
రబీ ధాన్యం
కొనుగోళ్లు ప్రారంభం!
రైతుల సంక్షేమమే ధ్యేయంగా
ఎన్‌డీఏ ప్రభుత్వం అడుగులు
1,917 ధాన్యం కొనుగోలు
కేంద్రాల ద్వారా రబీ సీజన్ ధాన్యం సేకరణ
ఈ సీజన్‌లో 23 లక్షల మెట్రిక్ టన్నుల
ధాన్యం సేకరణే లక్ష్యం
ధాన్యం విక్రయించిన 8 గంటల్లోనే
రైతుల ఖాతాల్లో డబ్బు జమ
రైతులకు ఇబ్బంది లేకుండా
5.40 కోట్ల గన్నీ బ్యాగులు సిద్ధం


పునాది నుంచి
పునరుజ్జీవం వరకు
అండాదండ!
2026-27 బడ్జెట్‌లో అమరావతి
అభివృద్ధికి భారీగా నిధులు
కేటాయించిన మోదీ ప్రభుత్వం
• అమరావతి రాజధాని అభివృద్ధి :
రూ. 1,128.91 కోట్లు
• ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ :
రూ. 432.09 కోట్లు
• తాగునీరు మరియు డ్రైనేజీ పనులు :
రూ. 800 కోట్లు
• రోడ్లు మరియు వంతెనల నిర్మాణం :
రూ. 350 కోట్లు
apbjp.org | BJP4Andhra


పునాది నుంచి
పునరుజ్జీవం వరకు
అండాదండ!
అమరావతిలో మౌలిక సదుపాయాల
అభివృద్ధికి ఎనలేని
సహకారమందించిన మోదీ ప్రభుత్వం
• రవాణా సౌకర్యాలు: అమరావతిని రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలతో అనుసంధానించేందుకు అనంతపురం అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే వంటి భారీ ప్రాజెక్టులకు రూ.20000 కోట్లకు పైగా నిధులతో కేంద్ర రవాణా శాఖ ఆమోదం తెలిపింది
• జాతీయ రహదారులు: రాజధాని చుట్టూ ఉన్న జాతీయ రహదారుల అభివృద్ధి మరియు విజయవాడ బైపాస్ రోడ్ల నిర్మాణానికి వేల కోట్లు వెచ్చించింది
• రైల్వే మరియు విమానయానం: కొత్తగా వందే భారత్ రైళ్లను అందించడంతో పాటు, విమానాశ్రయాల అభివృద్ధిని కేంద్రం శరవేగంగా పూర్తి చేస్తోంది.
apbjp.org | BJP4Andhra

Declaration : Rc.(A11)A9/150-11/2023 RNI.NO.70770I1999.




Published and Printed by NOOKALA MADHUKAR on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt Ltd, Nidumukkula Village, Guntur -522016, Andhra Pradesh , A.P. Editor : VAMARAJU SREE SATYA MURTHY Phone: 0866-2441135, 9494949059. Email.kamalavani2017@gmail.com